మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
ఆదివారం
30-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 205
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : ద్వాదశి మ.10.34 వరకు, నక్షత్రం: మూల, సా :09.32 వరకు, వర్జ్యం: ఉ.06.07-07.32 వరకు, దుర్ముహూర్తం: సా.05.04-05.55 వరకు, రాహుకాలం: సా.05.10-06.46 వరకు

బెంగాల్ మాజీ సీఎం ఆరోగ్య విషమం..

కలకత్తా, జూలై 29 : పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య(79) ఆస్పత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. శ్వాస సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన్ని శనివారం మధ్యాహ్నం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన క్రిటికల్ కేర్ యూనిట్లో వెంటిలేటర్‌పై ఉన్నారు. 'ప్రస్తుతం ఆయన కండీషన్ విషమంగా ఉంది. ఆక్సిజన్ స్థాయిలు 70కి పడిపోయాయి. దీంతో ఆయన స్పృహలో లేరు. అనంతరం ఆస్పత్రికి తీసుకువచ్చారు. చికిత్స కొనసాగిస్తున్నాం.' అని వైద్యులు తెలిపారు.



ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

ఆరుగురు నక్సల్స్ హతం!

నక్సలైట్లు తమ సహోద్యోగుల మరణాలకు గుర్తుగా జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు 'అమరవీరుల వారోత్సవాలు

2

టపాసుల గోదాంలో పేలుడు

ఎనిమిది మంది మృతి

12 మందికిపైగా గాయాలు

టపాసుల గోదాంలో పేలుడు..

ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

మృతులు కుటుంబాలకు రూ.3లక్షల, గాయపడ్డవారికి రూ.లక్ష, స్వల్పంగా గాయపడ్డవారికి రూ.50 వేల పరిహారం

2

మణిపూర్‌లో భారీ ర్యాలీ

చిన్-కుకీ నార్కో టెర్రరిజంపై ఉక్కుపాదం

అక్రమ వలసల వల్లే ఈ సంక్షోభం

నార్కో టెర్రరిజంపై చర్యలకు డిమాండ్

2

మణిపూర్‌లో 'ఇండియా' బృందం

శాంతిని నెలకొల్పడానికే

ప్రతిపక్షాల కూటమి ఎంపీలు పర్యటన

నేడు గవర్నర్ అనుసూయ ఉకియ్‌తో భేటీ

చురాచాంద్‌పూదుపుర్ పునరావాస కేంద్రాల సందర్శన

2

మంచిమాట

జీవితంలో కొన్నిసార్లు ఒంటరిగా నడవడం కష్టంగా ఉండొచ్చు కానీ.. నిజానికి ఆ ఒంటరితనం నీకు జీవితం అంటే ఏమిటో నేర్పిస్తుంది.

శుభోదయం

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా

ముఖ్యమంత్రి పాలన

గండికోట రిజర్వాయర్ నుండి తాగునీరు

ప్రతి చిన్న పల్లెకు 20వేల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మిస్తున్నాం

ఇంటింటికి కుళాయిల ద్వారా నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రతి కుగ్రామాలకు తారు రోడ్డు

ఈ నాలుగున్నర సంవత్సరంలోనే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం

రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మంత్రి

సోమల(చిత్తూరు), జూలై 29, (మనం న్యూస్): చిత్తూరు జిల్లాకు గండికోట రిజర్వాయర్ నుండి తాగునీటి కోసం పైప్ లైన్ ద్వారా నీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నాదని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వార్డు బాటలో భాగంగా 13వ వార్డులోని గాంధీ నగర్, మోతీ నగర్ నుండి ప్రారంభమై 9, 10, 13, 24 ,25 30 వార్డుల్లో మంత్రి పర్యటన నేతాజీ నగర్‌తో పర్యటన పూర్తి చేశారు. గడప గడపనూ ఆత్మీయంగా పలకరించిన మంత్రికి ప్రజానీకం జననీరాజనం పలికారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, స్థానికంగా వారికున్న సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా మంత్రి కామెంట్స్. పుంగనూరు నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయంటే కేవలం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాతనే జరిగాయి. ఈ నాలుగున్నర సంవత్సరంలోనే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం పుంగనూరు పట్టణానికి ఇప్పటికే ఒక సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించుకున్నాం. దీనికి పైప్ లైన్ ద్వారా ఇప్పుడు నిర్మించుకున్న ఓవర్ హెడ్ ట్యాంకులకు కనెక్షన్ ఇచ్చేందుకు దాదాపు రూ.13 కోట్లు మంజూరు అయింది త్వరలో టెండర్లు పిలుస్తాం. ఇది పూర్తి అయితే ..మిగతా 2లో

నల్లమల, శేషాచల అభయారణ్యయాల కారిడార్

అంతర్జాతీయ పులుల దినోత్సవ సభలో మంత్రి పెద్దిరెడ్డి

2

లక్ష్యం నెరవేరాలంటే ఏకైక ఆయుధం విద్యే

దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి కేవలం విద్యకే ఉంది

భారతీయభాషలు ఎంతో పరిపుష్టమైనవి

సౌభాగ్యవంతమైన భాషలు అనేకం

విద్యావిధానానికి మూడేండ్లు పూర్తి

అఖిలభారత విద్యా సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జూలై 29 : మన దేశంలో పరిపుష్టమైన, సౌభాగ్యవంతమైన భాషలు అనేకం ఉన్నాయని, అయితే అవి ప్రగతి నిరోధక భాషలనే ముద్ర వేశారని, ఇంత కన్నా దురదృష్టం వేరొకటి ఉంటుందా? అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశ్నించారు. స్థానిక భాషలను ప్రోత్సహించిన దేశాలే అభివృద్ధిలో పురోగమించాయన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. జాతీయ విద్యావిధానానికి మూడేండ్లు పూర్తైన సందర్భంగా అఖిలభారత విద్యా సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. ప్రధాన మంత్రి శ్రీ పథకం కింద పాఠశాలలకు మొదటి విడత నిధులను విడుదల చేశారు. దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి కేవలం విద్యకే ఉందన్నారు మోదీ. ఏ లక్ష్యంతోనైతే దేశం ముందుకు సాగుతుందో.. ఆ లక్ష్యం నెరవేరాలంటే ఏకైక ఆయుధం విద్యేనన్నారు. పరిశోధనా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి, దేశంలోని విద్యావేత్తలు చాలా కష్టపడ్డారన్నారు. 10 ప్లస్ 2 విద్యావిధానం బదులుగా.. 5 +3+3+4 తీసుకొచ్చామన్నారు మోదీ. మన విద్యా వ్యవస్థ భారత సాంప్రదాయాలను పరిరక్షించేలా ఉందని చెప్పారు. ఆధునిక సైన్స్, టెక్నాలజీలో కూడా ముందుకు సాగుతామన్నారు ..మిగతా 2లో

పనులన్నీ ప్రభుత్వం చేసినవే

పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తామో ఇప్పుడే చెప్పలేం : అంబటి

పోలవరంపై చంద్రబాబు ఏనాడైనా నిజాలు మాట్లాడారా?

ఎన్టీఆర్ అల్లుడు కావడం వల్లే బాబు సీఎం అయ్యాడు

నాది ఆనందతాండవం.. పవన్‌ది శునకానందం

మంత్రి అంబటి రాంబాబు

విజయవాడ, జూలై 29 (మనం న్యూస్): పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తామో ఇప్పుడే చెప్పలేమని ఏపీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తామని మాత్రం చెప్పగలమన్నారు. 'విభజన చట్టంలో పోలవరాన్ని తామే కడతామని కేంద్ర ప్రభుత్వం చెబితే.. ఎందుకు మేమే కడతామని తీసుకున్నారు? 2019 నాటికి పోలవరం 48.39 శాతం మాత్రమే పూర్తైంది. నాకు ప్రాజెక్టుల గురించి తెలియదు కానీ, తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నా. 41.15 శాతం అనేది ప్రాజెక్టులో మొదటి దశ, మిగితాది తదుపరి దశ. ప్రస్తుతం మొదటి దశకు మాత్రమే కేంద్రం నిధులు మంజూరు చేసింది. అర్ అండ్ అర్, భూ సేకరణ అంతా కేంద్రం భరించాల్సిందే. ప్రాజెక్టులో క్రిటికల్ పనులన్నీ వైసీపీ ప్రభుత్వం చేసినవే. దెబ్బతిన్న డయాఫ్రం ..మిగతా 2లో

పెన్నా టు వంశధార

తెలుగు నేలకు జలహారం యాత్ర

ఆగస్టు 1 నుంచి చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన

ప్రాజెక్టులను జగన్ భ్రష్టు పట్టించారు

టీడీపీ అధినేత చంద్రబాబు



అమరావతి, జూలై 29 (మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా వైసీపీ ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రానివ్వకూడదని చంద్రబాబు ప్రాజెక్టుల యాత్రచేపట్టబోతున్నారు. ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని చంద్రబాబు ఆరోపిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో వైసీపీ పరిస్థితేంటో తేల్చడానికి మాజీ సీఎం పక్కా ప్రణాళికతోల ముందు కెళ్తున్నారు. ఈ క్రమంలో ఆగస్టు1 నుంచి సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్లాలని చంద్రబాబు నిర్ణయించారు. 'తెలుగు నేలకు జలహారం'పేరుతో 'పెన్నా టూ వంశధార' వరకు రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు పర్య టించనున్నారు. వైసీపీ హయాంలో నిలిచిపోయిన ప్రధా న ఇరిగేషన్ ప్రాజెక్టులను క్షేత్ర స్థాయిలో ..మిగతా 2లో

రాష్ట్రం నుంచి పరిశ్రమలు

పారిపోయాయి

ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం పాలన

వైసీపీ పాలనలో ఒక్క మంచి కంపెనీ రాలేదు

ఏపీలో పరిస్థితులు చూస్తుంటే బాధేస్తోంది

పాదయాత్రలో లోకేశ్ విమర్శలు

ఒంగోలు, జూలై 29 (మనం న్యూస్): ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న పరిస్థితులను చూస్తుంటే బాధేస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావేదిక కూల్చివేతతో ..మిగతా 2లో

అప్పల లెక్కలు అడిగితే విమర్శలా?

కుటుంబ, వ్యక్తిగత విషయాలు ప్రస్తావిస్తారా

పురంధేశ్వరి ప్రశ్నలపై ఎందుకు సమాధానం లేదు

మంత్రి అమర్‌నాథ్ విమర్శలపై మండిపడ్డ బిజెపి

విజయవాడ, జూలై 29 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిపై ..మిగతా 2లో

ఏపీ అప్పులు సరే..

విభజన హామీల సంగతేంటి..?

పురంధేశ్వరిపై మంత్రి బొత్స సత్యనారాయణ ఫైర్

విజయవాడ, జూలై 29 (మనం న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిపై ఫైర్ అయ్యారు మంత్రి బొత్స సత్యనారాయణ.. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పురంధేశ్వరి సంక్షేమం, అభివృద్ధి గురించి వదిలేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల్లో ఉందని వ్యాఖ్యానించడం సరికాదని హితవుపలికారు. మరి దేశంలో భారతీయ జనతా పార్టీ పరిపాలన చేస్తున్న రాష్ట్రాల అప్పుల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో మీ బీజేపీ ఎంపీ దేశంలో అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ ఏడో స్థానంలో ఉందని ప్రస్తావించారు.. మరి మిగిలిన ఆరు స్థానాల్లో ఉన్న రాష్ట్రాల గురించి ఎందుకు ప్రస్తావించరు ? అని నిలదీశారు. ఇక, రాష్ట్రంలో విశాఖ స్టీల్ ప్లాంట్, ఏపీకి ప్రత్యేక హోదా, మీరు ఇచ్చిన విభజన హామీలపై ఎందుకు మాట్లాడరు అంటూ పురంధేశ్వరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి బొత్స.. మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ..మిగతా 2లో

మణిపూర్‌లో భారీ ర్యాలీ

ఇంఫాల్, జూలై 29 : జాతుల మధ్య ఘర్షణల తో మణిపుర్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 'మణిపుర్ సమగ్రతపై సమన్వయ కమిటీ' ఆధ్వర్యంలో.. శనివారం ఇంఫాల్‌లో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. వేలాదిమంది పౌరులు ఈ ర్యాలీలో పాల్గొని.. మణిపుర్ సమగ్రతను కాపాడాలని నినాదాలు చేశారు. రాష్ట్రంలో ఘర్షణలకు కారణమవుతోన్న సంఘవిద్రోహ శక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ వలసల వల్లే ఈ సంక్షోభం మొదలైందని ఆరోపిస్తూ.. చిన్-కుకీ నార్కో టెర్రరిజంపై ఉక్కుపాదం మోపాలని కోరారు. మణిపుర్ విభజనకు వ్యతిరేకంగా 2001లో నిర్వహించిన ర్యాలీ అనంతరం స్థానికంగా చేపట్టిన అతిపెద్ద ర్యాలీ ఇదే. ఇంఫాల్‌లోని తంగ్ మీబాండ్ నుంచి ప్రారంభమై హప్తా కాంగ్‌జేబుంగ్ వరకు దాదాపు 8 కి.మీల మేర సాగింది. స్థానికంగా ఘర్షణలకు ముగింపు పలకాలని, మయన్మార్ నుంచి అక్రమంగా వచ్చి రాష్ట్రంలో సమస్యలు సృష్టిస్తున్న అనుమానిత నార్కో-టెర్రరిస్టులను నిర్మూలించాలని తీర్మానించారు. వీలైనంత త్వరగా మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వినతి పత్రం ఇస్తామని ర్యాలీ నిర్వాహకులు తెలిపారు. ఇదిలా ఉండగా.. దాదాపు మూడునెలలుగా మణిపుర్‌లో తీవ్ర కల్లోల పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన వీడియో ఘటన తీవ్ర దుమారం రేపింది. ఈ కేసును కేంద్రం.. సీబీఐకి అప్పగించింది. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన సీబీఐ.. ఈ కేసులో దర్యాప్తును ప్రారంభించింది. వీడియో ఘటన కేసులో ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. మరోవైపు.. ప్రతిపక్షాల కూటమి 'ఇండియా'కు చెందిన ఎంపీలు మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. శాంతియుత పరిష్కారం కనుగొనేందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరీ అన్నారు.

టపాసుల గోదాంలో పేలుడు

చెన్నై, జూలై 29 : తమిళనాడులో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. కృష్ణగిరి వద్ద బాణాసంచా గోడౌన్లో భారీ పేలుడు సంభవించింది. అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు ధాటికి మృతదేహాలు చిద్రమై పడి ఉన్నాయి. అప్రమత్తమైన అగ్నిమాపక శాఖ మంటలను అదుపులోకి తీసుకువచ్చే చర్యలు చేపట్టారు. ఘటనాస్థంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఫ్యాక్టరీకి ఆనుకుని ఉన్న కొన్ని హోటళ్లు కూడా కూలిపోయాయి. పలు భవంతులు స్వల్పంగా దెబ్బతిన్నాయి. కాగా.. శిథిలాల కింద ఎంత మంది చిక్కుకున్నారో స్పష్టంగా తెలియదు. వారిని బయటికి తీయడానికి సహాయక చర్యలు జరుగుతున్నాయి. ప్రస్తుతం 12 మంది తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని కోరారు. మృతులు కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారాన్ని ప్రకటించారు. గాయపడ్డవారికి రూ.50వేలు ఇస్తామని ట్విట్టర్ వేదికగా తెలిపారు. పజాయపెట్టెలో జరిగిన ప్రమాదం భాదకలిగించిందని సీఎం స్టాలిన్ అన్నారు. బోగనపల్లిలోని ఓ ప్రైవేటు ఫ్యాక్టరీ బాణాసంచాను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన సీఎం.. రూ.3లక్షల పరిహారాన్ని ప్రకటించారు. తీవ్రంగా గాయపడ్డవారికి రూ.లక్ష ఇవ్వనున్నట్లు చెప్పారు. స్వల్పంగా గాయపడ్డవారికి రూ.50 వేలు పరిహారాన్ని కేటాయించారు.

మణిపూర్‌లో 'ఇండియా' బృందం

ఇంఫాల్, జూలై 29: కల్లోలిత మణిపుర్‌లో ప్రతిపక్షాల కూటమి 'ఇండియా'కు చెందిన ఎంపీలు పర్యటిస్తున్నారు. అక్కడి క్షేత్రస్థాయి స్థితిగతులను పరిశీలించనున్నారు. అలాగే కొద్దికాలంగా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతోన్న మైతేయ్, కుకీ వర్గాలకు చెందిన ప్రజలతో మాట్లాడనున్నారు. శాంతియుత పరిష్కారం కనుగొనేందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరీ అన్నారు. 21మంది సభ్యులతో కూడిన ఆ బృందం దిల్లీ నుంచి విమానంలో ఇంఫాల్‌కు చేరుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా వారంతా హెలికాప్టర్లో చురాచాంద్‌పుర్కు వెళ్తారు. ఒకటే హెలికాప్టర్ అందుబాటులో ఉండటంతో రెండు బృందాలుగా ఏర్పడి అక్కడకు చేరుకోనున్నారు. అక్కడి పునరావాస కేంద్రాల్లోని కుకీ వర్గ ప్రజలతో మాట్లాడనున్నారు. అలాగే బిష్ణుపుర్ జిల్లాలోని మైతేయ్లున్న పునరావాస కేంద్రానికి రోడ్డు మార్గంలో వెళ్లనున్నారు. ఆదివారం వారు మణిపుర్ గవర్నర్ అనుసూయ ఉకియ్‌తో భేటీ కానున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సాధ్యమైనంత త్వరగా శాంతి పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆమెతో చర్చించనున్నారు. ఇంతకుముందు గవర్నర్ కూడా చురాచాంద్‌పూర్పుర్ పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఆ సందర్భంగా కొందరు మహిళలు గవర్నర్ ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆ క్రమంలో వారు కన్నీటిపర్యంతమయ్యారు. వారి బాధ విని గవర్నర్ చలించిపోయారు. వారిని దగ్గరికి తీసుకొని ఓదార్చారు. ఈ ఘర్షణల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్, జూలై 29: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం భద్రతా సిబ్బంది, నక్సలైట్ల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ స్థలంలో మతదేహాలు ఏవీ కనుగొనబడనప్పటికీ దాదాపు నాలుగు నుంచి ఆరుగురు నక్సలైట్లు మరణించారని సమాచారం. నక్సలైట్లు గాయపడిన లేదా మరణించిన వారిని వెంటనే అడవుల్లోకి లాగగలిగారని అధికారులు వెల్లడించారు. ఈ ఉదయం చింతగుఫా, కిస్టారం పోలీస్ స్టేషన్ సరిహద్దుల్లోని మావోయిస్టుల కోటలో ఉన్న ఛోటేకెడ్వాల్ గ్రామ అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉన్నప్పుడు ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసు అధికారి తెలిపారు. రాష్ట్ర పోలీసు జిల్లా రిజర్వ్ గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ యొక్క ఎలైట్ కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్‌కు చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని చెప్పారు. డివిజన్ కమిటీ సభ్యుడు, మావోయిస్టుల కిస్టారం ఏరియా కమిటీ ఇన్‌ఛార్జ్ రాజు, కీలక మావోయిస్టులు ఛోటేకెడ్వాల్, బడేకెడ్వాల్, సింఘన్‌మడ్గు గ్రామాలలో 30-35 మంది కార్యకర్తలతో కలిసి ఉన్నారనే సమాచారం ఆధారంగా ఆపరేషన్ ప్రారంభించబడిందని ఆ పోలీసు అధికారి వెల్లడించారు. నక్సలైట్లు భద్రతా సిబ్బందిపై కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఓ గంట పాటు జరిగిన కాల్పుల్లో దాదాపు ఆరుగురు మావోయిస్టులు మతి చెందినట్లు అనుమానిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా జరుగుతోందని అధికారి తెలిపారు. నక్సలైట్లు తమ సహోద్యోగుల మరణాలకు గుర్తుగా జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు 'అమరవీరుల వారోత్సవాలు' పాటిస్తారు. అమరవీరుల వారోత్సవం నేపథ్యంలో అనేక నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలు, ముఖ్యంగా బస్తర్ డివిజన్‌లోని ఏడు జిల్లాలు, అంటే దంతెవాడ, బీజాపూర్, బస్తర్, నారాయణపూర్, కొండగావ్, సుక్మా, కంకేర్‌లలో పోలీసులు భద్రతను పెంచుతారు. ఎందుకంటే ప్రజా ఆస్తులను దెబ్బతీసేందుకు నక్సల్స్ అనేక విధ్వంసక చర్యలను ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి పాలన

(మొదటిపేజీ తరువాయి)

రోజువారి నీరు సరఫరా చేసేందుకు అవకాశం కలదు. ఎన్నో సంవత్సరాలుగా పుంగనూరు నియోజకవర్గ ప్రజలు ఆర్టీసీ డిపో కావాలని ఆకాంక్షించారు.. ఇది చాలా రోజులు కార్యరూపం దాల్చలేదు. దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి డిపో మంజూరు చేసి ప్రజల ఆకాంక్షను నెరవేర్చారు. ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతున్నది. పట్టణంలో సుందరీకరణ పనులు చేస్తున్నాం. వాకింగ్ ట్రాక్ నిర్మించడమే కాకుండా వాకింగ్ ట్రాక్ వద్ద విశ్రాంతి తీసుకునే విధంగా దీన్ని తీర్చిదిద్దుతాం.ఈ పట్టణానికి ఎంతో అవసరమైన బైపాస్ రోడ్లు ఇప్పటికే నిర్మించుకున్నాం.బైపాస్ రోడ్డు నిర్మించుకున్న తర్వాత కూడా ఇక్కడ ఎంబీటీ రోడ్డు అంటే మదనపల్లి నుండి చిత్తూరు నుండి చెన్నై వెళ్లడం, చెన్నై నుండి మదనపల్లి మీదుగా బాంబే కు వెళ్లే రోడ్డు మన ఊరి మీదనే వెళుతున్నది. ఈ రోడ్డు కూడా రూ. నలభై కోట్లతో వన్ టైం బ్యూటిఫికేషన్ కింద అభివృద్ధి చేసేందుకు బైపాస్ రోడ్డు మొదలు నుండి చివరి వరకు రోడ్డు పట్టణంలోనే నిర్మించడం జరుగుతుంది. దీనిని అధునాతనంగా నిర్మించడం జరుగుతుంది. ఇప్పటికే సీసీ రోడ్లు వేసాం, డ్రైనేజ్ నిర్మించాం.. పారిశుద్ధ్యం పక్కాగా నిర్వహిస్తున్నాం. త్రాగునీరు అందిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక అవార్డులను కూడా పొందాం.. పేదలందరికీ అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు గా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారు. ఇది ప్రధానంగా పుంగనూరు పట్టణంలో కనిపిస్తుంది. సదుంలో 30 పడకల ఆసుపత్రి కలదు. దీన్ని 50 పడకల ఆసుపత్రిగా మంజూరు చేశారు.. మా తండ్రి గారి పేరు మీద 11 ఎకరాల స్థలమును కూడా ఈ ఆసుపత్రి నిర్మాణం కొరకు ఇవ్వడం జరిగిందని, ఆ స్థలంలో అధునాతన భవనమును కూడా నిర్మించడం జరిగింది.50 పడకల ఆసుపత్రి ద్వారా ఆ ప్రాంత వాసులకు మంచి వైద్యశీ అందేలా డాక్టర్లు, మందులు అందుబాటులో ఉంచి మా స్వీయ పర్యవేక్షణలో ఆసుపత్రి నడుస్తుందన్నారు. పుంగనూరు పట్టణవాసులు కలలు కన్నట్లు 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేసామని ఇప్పటికే ఒక భవనాన్ని అధునాతనంగా నిర్మించుకున్నాం. ఎంపీ మిథున్ రెడ్డి సొంత నిధులు కోటి రూపాయలతో ఆక్సిజన్ ప్లాంటును నిర్మించడం జరిగింది.. ఆక్సిజన్‌కు కరువు ఉన్న సమయంలో కూడా కొరత లేకుండా సిలిండర్ల ద్వారా ఆక్సిజన్ ను తరలించాశీ. పుంగనూరు తో పాటు పలమనేరు మదనపల్లి,సదుంలకు తరలించాశీ. అవసరమైన మేరకు ఆక్సిజన్ ఉత్పత్తి, సరఫరా కలదు.వంద పడకల ఆసుపత్రి గా చేసిన తర్వాత ప్రభుత్వం రూ.33 కోట్లు మంజూరు చేసింది. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, నర్సులు దాదాపు100 పైగా పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి ఆశించిన మేరకు వైద్యరంగం తో పాటు విద్యారంగంలో మౌలిక వసతులు కల్పనలో అభివృద్ధి సాధిస్తున్నాంరాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేరు చెప్తే దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గుర్తొస్తారని అమ్మ ఒడి,ఆసరా పథకాలు గుర్తొస్తే జగన్మోహన్ రెడ్డి గుర్తొస్తారు. జిల్లాకు గండికోట రిజర్వాయర్ నుండి తాగునీటి కోసం పైప్ లైన్ ద్వారా నీరు అందించేందుకు చర్యలు ప్రతి చిన్న పల్లెకు 20వేల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మిస్తున్నాం ఇంటింటికి కుళాయిల ద్వారా నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి కుగ్రామాలకు తారు రోడ్డు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్.రెడ్డప్ప, టిటిడి పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, రాష్ట్ర జానపద కళల కార్పొరేషన్ చైర్మన్ కొండవీటినాగభూషణం, పి కె ఎం ఉడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అమ్ము, మునిసిపల్ చైర్మన్ ఆలీమ్ భాషా, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఎంపీపీ భాస్కర్ రెడ్డి,తహసీల్దారు సీతారాం, ఇతరసంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్దిరెడ్డి, జింకా చలపతి, ఎంఆర్ సి రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పనులన్నీ ప్రభుత్వం చేసినవే

(మొదటిపేజీ తరువాయి)

వాల్ స్థానంలో కొత్తది కట్టాల్సిందే' అని అంబటి అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు పోలవరంపై ఏనాడైనా నిజాలు మాట్లాడారా? అని మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. టీడీపీ హయాంలో పోలవరంపై ఏనాడైనా ఆలోచించారా? అని నిలదీశారు. పోలవరంపై చంద్రబాబుకు అసలు చిత్తశుద్ధే లేదన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ.. చంద్రబాబు జీవితమంతా అబద్ధాలమయమే. టీడీపీ హయాంలో తప్పిదాల వల్లే పోలవరం ఆలస్యమైంది. చంద్రబాబు వస్తే రాష్ట్రం సర్వనాశనం అయిపోతుంది. చంద్రబాబు హయాంలో అన్నీ కరువుకాటకాలే. చంద్రబాబు శనిపాదం అడుగుపెడితే వర్షాలే కురవవు. ఎల్లోమీడియాతో పోలవరంపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని చంద్రబాబే. చంద్రబాబు చిత్తశుద్ధి ప్యాకేజీపైనే తప్ప ప్రాజెక్టుపైన లేదు. రాష్ట్రానికి, పోలవరానికి పట్టిన శని చంద్రబాబు. కేంద్రం పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్‌ను.. నువ్వెందుకు తీసుకున్నావ్?. 2013-14 రేట్లకు ఒప్పుకుని పోలవరాన్ని 2016లో రేట్లకు నవయుగకు ఇచ్చాడు. పోలవరాన్ని చంద్రబాబు ఏటీఎంలా వాడుకున్నారని ప్రధానినే అన్నారు. టీడీపీ హయాంలో కమీషన్ల కోసమే తాపత్రయపడ్డారు. చంద్రబాబు నైజం గురించి ప్రధానికి బాగా తెలుసు. ఎన్టీఆర్ అల్లుడు కావడం వల్లే చంద్రబాబు సీఎం అయ్యాడు. బాబు.. నీకు సైకిల్ గుర్తు ఎలా వచ్చిందో చెప్పు. చంద్రబాబు అధికార దాహంతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. చంద్రబాబును నేను తిట్టలేనా?.. కానీ నాకు సంస్కారం ఉంది.

నాది ఆనందతాండవం.. పవన్‌ది శునకానందం

బ్రో సినిమాలో తనపై పేరడీ సీన్ పేరుతో హేళన చేసిన పవన్‌పై నేరుగానూ మంత్రి అంబటి రాంబాబు రియాక్ట్ అయ్యారు. విజయవాడలో పోలవరంపై ప్రజంటేషన్ తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన.. పవ్వ విమర్శలు గుప్పించారు. ''పవన్ సినిమాలో నా క్యారెక్టర్ను పెట్టి అవమానించారని విన్నా.పవన్ది శునకానందం. నన్ను రాజకీయంగా ఎదుర్కొనలేకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాడు. సంక్రాంతికి నేను వేసింది ఆనందతాండవం. ఎమ్మెల్యేగా నెగ్గి.. మంత్రి అయిన ఆనందం. నేను ఎవరి దగ్గరో డబ్బులు తీసుకునో, ప్యాకేజీ తీసుకునో డ్యాన్సులు చేయను. నా డ్యాన్స్ సింక్ అవ్వడానికి నేనేమైనా డ్యాన్స్ మాస్టర్నా?. అసలు రాజకీయాలకు పవన్ సింక్ అవ్వడు అంటూ సెటైర్లు గుప్పించారాయన.

అప్పుల లెక్కలు అడిగితే విమర్శలా?

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఖండించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షరాలు రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, ఆర్థిక అక్రమాలు, అవినీతిపై ప్రశ్నిస్తే .. కుటుంబ, వ్యక్తిగత విషయాలు ప్రస్తావించి విమర్శలు చేయడం నీ, మరియు మీ పార్టీ దివాలాకోరు రాజకీయానికి నిదర్శనమని మడిపడ్డారు. రాజకీయ విమర్శలకు వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలను ప్రస్తావిస్తారా అని మండిపడ్డారు. రాజకీయ విమర్శలు చేసినప్పుడు వాటికి రాజకీయంగానే సమాధానం చెప్పాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మద్యం ఆదాయం రావడం లేదా అని అమర్నాథ్ ప్రశ్నించారని కానీ ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాలేదన్నారు. విషపూరితమైన సొంత మద్యం బ్రాండ్లు పెట్టి అవే కొనాలని ప్రజల్ని దోచుకోవడం లేదని.. మందు బాబుల్ని తాకట్టు పెట్టి ఏ రాష్ట్రంలోనూ రూ. యాభై వేల కోట్ల అప్పులు చేయలేదన్నారు. రైల్వే జోన్ గురించి మాట్లాడుతున్న గుడివాడ అమర్నాథ్.. భూములు ఇవ్వలేదనే విషయాన్ని ఒప్పుకున్నారు. ముందు భూములు ఇప్పించి మాట్లాడాలని చాలెంజ్ చేశారు. అప్పులకు తగ్గ ఆస్తులను సృష్టిస్తున్నామని అమర్నాథ్ చెప్పారు. మాటలు కాదు.. లెక్కలు చూపించి మాట్లాడాలి. మీ బడ్జెట్ లెక్కల్లోనే అసలు ఎలాంటి ఆస్తుల సృష్టి జరగడం లేదని మీరే చెబుతున్నారన్నారు. మీ ప్రభుత్వ అప్పుల నిర్వాకాలన్నిటినీ ఏపీ బీజేపీ.. లెక్కలతో సహా ప్రజల ముందు ఉంచింది. ముందు వాటికి సమాధానం చెప్పాలని డిమండ్ చేశారు. డబ్బులు తీసుకుని దారి మళ్లించారని .. జల్ జీవన్ మిషన్‌కు కేంద్రం డబ్బులిస్తూంటే.. ఒక్క రూపాయి తీసుకోవడం చేతకాలేదని కేంద్రమే పార్లమెంట్‌లో చెప్పిందన్నారు. రాష్ట్రానికివస్తున్న పరిశ్రమలు కనిపించడం లేదా అనిపెద్ద స్టేట్ మెంట్ ఇచ్చారు. అంతకరిక్షం నుంచి శాటిలైట్ ద్వారా చూసినా ఒక్క పరిశ్రమ కూడా కనిపించడం లేదన్నారు. అడ్డగోలుగా భూములు దోచి పెట్టిన ఒప్పందాలే కళ్ల ముందు కనిపిస్తున్నాయి. తరిమికొట్టిన భారీ పరిశ్రమలే కనిపిస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు ఎవరు పెట్టుబడులు పెట్టారో మరి. అక్కడొస్తున్నాయి.. ఇక్కడొస్తున్నాయి అని పిట్టకథలు కాదు.. నాలుగున్నరేళ్లు అయింది.. ఎన్ని తెచ్చారో చూపించండి... లేకపోతే మీది చేతకాని తనమని మండిపడ్డారు. అడ్డగోలు అవినీతి, అప్పుల్లోనూ అక్రమాలు, చేతకాని పరిపాలన చేసిన ప్రభుత్వం ఏపీ కాదు...భారత దేశ చరిత్రలోనే లేదు. చేతనైతే పురందేశ్వరి దేవి గారు అడిగిన ప్రశ్నలకు అంశాల ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ప్రజలముందు విడుదల చేయండి , లేదు మీ దగ్గర లెక్కలు వాటి సమాధానాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని విష్ణువర్ధన్ రెడ్డి సవాల్ చేశారు.

లక్ష్యం నెరవేరాలంటే ఏకైక ఆయుధం విద్యే

(మొదటిపేజీ తరువాయి)

మోదీ. యువత ప్రతిభను భాషల ఆధారంగా అణచివేయడం అతిపెద్ద అన్యాయమని చెప్పారు. జాతీయ విద్యా విధానం, 2020 మూడో వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ప్రగతి మైదానంలో శనివారం ఆయన ఆలిండియా ఎడ్యుకేషన్ కన్వెన్షన్‌ను ప్రారంభించారు. ఆంగ్లంలో మాట్లాడటం రానివారి ప్రతిభను ఎన్నడూ ఆమోదించేవారు కాదన్నారు. గ్రామీణ ప్రాంతాలవారు ఈ సమస్యను తీవ్రంగా ఎదుర్కొన్నారని తెలిపారు. తాను ఐక్య రాజ్య సమితిలో కూడా భారతీయ భాష హిందీలోనే మాట్లాడతానని చెప్పారు. జాతీయ విద్యా విధానంలో ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల దేశానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. భాషలతో విద్వేష వ్యాపారాలు చేసేవారి షట్టర్లు మూతపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రగతి మైదానంలోని భారత్ మండపంలో జరిగింది. అఖిల భారతీయ శిక్షా సమాగమం పేరుతో శని, ఆదివారా ల్లో ఈ కన్వెన్షన్ జరుగుతుంది. విద్యావేత్తలు, స్టేక్ హోల్డర్ నిపుణులు, విధాన నిర్ణేతలు, పారిశ్రామిక రంగ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

సెమీకండక్టర్ పరిశ్రమలకు ఆర్థిక సాయం

సెమీకండక్టర్ తయారీ పరిశ్రమలకు కేంద్రం 50 శాతం ఆర్థిక సాయం చేయనుంది. దేశంలో సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమలకు ఊతం ఇచ్చే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. స్థానికంగా సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమలు నెలకొల్పే టెక్నాలజీ సంస్థలకు 50 శాతం ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. ఇలాంటి పరిశ్రమలకు తమ ప్రభుత్వం రెడ్‌కార్పెట్ పరుస్తోందని అన్నారు. శుక్రవారం గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో 'సెమికాన్ ఇండియా-2023' సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. ప్రపంచంలో వేర్వేరు కాలాల్లో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే ప్రతి పారిశ్రామిక విప్లవాన్ని ముందుకు నడిపించాయని గుర్తుచేశారు. ఇప్పుడు నాలుగో పారిశ్రామిక విప్లవాన్ని భారతీయుల ఆకాంక్షలే ముందుకు నడిపిస్తున్నాయని తాను నమ్ముతున్నానని ప్రధాని తెలిపారు. భారత్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అభివద్ధికి పూర్తి అనుకూల వాతావరణం ఉందన్నారు. 'సెమికాన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా పరిశ్రమ వర్గాలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వివరించారు.

నల్లమల, శేషాచల అభయారణ్యయాల కారిడార్

తిరుపతి, జూలై 29 (మనం న్యూస్): పులుల సంఖ్య పెరిగితే అటవీ సంపదకు రక్షణ ఉంటుందని రాష్ట్ర విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. 2010లో 45 పులులు ఉంటే నేడు 80కి పెరిగాయని, దీంతో శేషాచలం, నల్లమల అభయారణ్యాలను కలుపుతూ కారిడార్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్లోబల్ టైగర్ డే వేడుకలను శనివారం తిరుపతి ఎస్‌వి జూ పార్క్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పులుల సంరక్షణకు రష్యాలో జరిగిన సమావేశంలో బీజం పడిందన్నారు. ఆనాటి నుండి ప్రతి ఏడాదీ జులై 29న గ్లోబల్ టైగర్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. శేషాచల అభయారణ్యంలో నేడు పెద్ద పులులు లేవని అయితే మామండూరు వద్ద గెస్ట్ హౌస్ నందు బ్రిటిష్ వారు వేటాడినట్లు రికార్డ్స్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. నల్లమల, శేషాచల అభయారణ్యాలను కలుపుతూ కారిడార్ ఏర్పాటు చేయడంతో నల్లమల లో ఉన్న పెద్ద పులులు ఇక్కడికి రావడానికి వీలుంటుందని చెప్పారు. శ్రీశైలం నాగర్జునసాగర్ టైగర్ జోన్ ప్రస్తుతం ఎనిమిది లక్షల ఎకరాల్లో ఉందని, దీనికి మరో ఐదు లక్షల ఎకరాలు పెంచేలా సీఎం ప్రతిపాదనలు చేశారని తెలిపారు. టైగర్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అటవీ సంరక్షణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ మధుసూధన్ రెడ్డి, అడిషనల్ పిసిసిఎఫ్ శాంతిప్రియ పాండే, సిసిఎఫ్ నాగేశ్వర రావు, జూ పార్క్ క్యూరేటర్ సి.సెల్వం, స్టేట్ సిల్విక్లచ్రిస్ట్ యశోదా బారు, తిరుపతి డిఎఫ్ఒ సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఇదిలావుంటే శ్రీశైలం అటవీశాఖ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ర్యాలీ నిర్వ హించి, అవగాహన కల్పించారు. ఎఫ్ఆర్‌వో మదన్‌కుమార్ ఆధ్వ ర్యంలో శనివారం అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ధన్‌రాజ్, బయోడైవర్సిటీ నర్సింహులు ఎస్టీ స్కూల్ విద్యార్థులత కలిసి మొ క్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మాట్లాడు తూ ప్రకృతి సంపదైన అడవులను కాపాడుకోవడం అందరి బాధ్య త అన్నారు. అడవిలో ఉండే ప్రతి ప్రాణికి మానవ మనుగడతో అవినాభావ సంబంధం ఉందని, వాటిని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఓబులేసు, శంకర్, సలాం అల్లా, భీంనాయక్, బాలాజీ, ఠాగూర్‌తోపాటు సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు ఉన్నారు.

పెన్నా టు వంశధార

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు, టీడీపీ నేతలు పరిశీలించనన్నారు. ఈ జలహారం యాత్ర కర్నూలు జిల్లాలో మొదలై నుంచి శ్రీకాకుళం వరకు సాగనున్న ది. పెన్నా నుంచి వంశధార వరకు ఉన్న కీలక ప్రాజెక్టు పనుల ను బాబు పరిశీలించనున్నారు. ఇరిగేషన్ రంగంలో జగన్ ప్రభు త్వ వైఫల్యాలను వివరిస్తూ రోడ్ షోలు, సభలు నిర్వహిం చేం దుకు టీడీపీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర స్వరూపాన్ని మార్చే నదుల అనుసంధానం పక్రియకు జగన్ ప్రభుత్వం చేసిన నష్టంపై ప్రశ్నిస్తూ చంద్రబాబు పర్యటన జరగనున్నది. ఆగస్టు1 న కర్నూలు జిల్లా నుంచి చంద్రబాబు యాత్ర ప్రారంభం కా నుంది. మొదటి నాలుగు రోజుల్లో కర్నూలు, కడప, అనంతపు రం చిత్తూరు జిల్లాల్లో ముఖ్యమైన ప్రాజెక్టులను బాబు సంద ర్శించనున్నారు. ఇలా చేయడంతో ఇరిగేషన్ రంగాన్ని, ప్రాజెక్టు లను జగన్ ఏవిధంగా భ్రష్టుపట్టించారనే విషయాన్ని జనాల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నది చంద్రబాబు ఆలోచనగ

రాయలసీమ ద్రోహి చంద్రబాబు

- సీమ ప్రాజెక్టులకు సమాధి కట్టింది కూడా చంద్రబాబే
- వైఎస్ జగన్‌ను విమర్శించడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టే
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేసిన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

తిరుపతి, జూలై 29, మనం న్యూస్: రాయలసీమ వాసిగా ఉండి, 14 సంవత్సరాల పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి కూడా... రాయలసీమకు అన్యాయం చేసింది చంద్రబాబు నాయుడే అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి విమర్శించారు. రాయల సీమ ప్రయోజనల కోసం ఒక్క సహాయం కూడా చేయలేదని ధ్వజమెత్తారు. సీమ ప్రయోజనాల కోసం జరిగిన అనేక ఉద్యమాలకు తూట్లు పొడిచిన ద్రోహిగా చంద్రబాబును ఎండగట్టారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజల సాగు, తాగునీటి ప్రయోజనాలకు ఉద్దేశించిన గాలేరు-నగరి, హంద్రీ-నీవా, తెలుగుగంగ ప్రాజెక్టు లను తన స్వార్థం కోసం సమాధి చేశారని భూమన మండిపడ్డారు. రాయలసీమకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్యాయం చేశారంటూ చంద్రబాబు విమర్శించడం పట్ల భూమన ఘాటుగా స్పందించారు. తిరుపతి ముత్యాల రెడ్డి పల్లెలో శనివారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. భూమన కరుణాకర రెడ్డి ఇంటింటికీ పర్యటిస్తూ జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడారు. రాయలసీమకు వైఎస్ జగన్ ద్రోహం చేశారంటూ చంద్రబాబు విమర్శించడం దెయ్యాలే వేదాలు వల్లించినట్టుగా ఉందని ఆక్షేపించా రు. సీమకు తీరని ద్రోహం చేసిన చంద్రబాబు తన అనుకూల పత్రిక లు, చానళ్లలో...సీమకు వైఎస్ జగన్ ఏమీ చేయలేదంటూ ప్రచారం చేయిస్తుంటే నమ్మడానికి ప్రజలెవరూ సిద్ధంగా లేరని హెచ్చరించారు. వైఎస్ జగన్ ను విమర్శించేది నువ్వా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయల సీమ అంటే వైఎస్ రాజశేఖర రెడ్డి హక్కు అని... రాయలసీమ అంటే వైఎస్ కుటుంబం చేసిన సుపరిపాలన అని....రాయలసీమ అంటే వైఎస్సార్ చేసిన పోరాట ఫలితం అని భూమన పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులు చేపట్టారని తెలిపారు. తెలంగాణా వాసుల అభ్యంతరాలను కూడా లెక్క చేయకుండా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 12 వేల క్యూసెక్కుల నుంచి 40 వేలకు హెచ్చించారని స్పష్టం చేశారు. చిత్రావతి ప్రాజెక్టు ను పూర్తి చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి దేనని స్పష్టం చేశారు. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, 1985లో పెద్ద ఎత్తున జరిగిన పోరాటాల ఫలితంగానే... గాలేరు- నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులను ఎన్టీ రామారావు ప్రకటించారని గుర్తు చేశారు. రాయలసీమకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని... చంద్రబాబు తన అనుకూల మీడియా ద్వారా విమర్శిస్తే నమ్మే పరిస్థితి లో ప్రజలెవరూ లేరని స్పష్టం చేశారు. సీమకు చంద్రబాబు తలపెట్టిన ద్రోహాన్ని ప్రజలు గుర్తుపెట్టుకుని, పరిహారం గా తగిన శిక్ష విధించారని భూమన పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంతో పాటు, అనంతపురం లో మరొక సీటు కలిపి... సీమ జిల్లాల్లో కేవలం రెండు సీట్లకే ఆయన పార్టీ గెలుపును పరిమితం చేశారని భూమన ఎద్దేవా చేశారు.

ఇంటింటికీ పర్యటించిన తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు లలితమ్మ...

జగనన్న సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయంటూ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు లలితమ్మ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గడప గడపకు పర్యటిస్తున్న భూమన కరుణాకర రెడ్డికి ఎదురేగి, తమ కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎమ్మెల్యే భూమన తో కలసి గడప గడపకు పర్యటిస్తూ జగనన్న పాలనలో అందరికీ మంచి జరుగుతోందంటూ అమె ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఆరణి సంధ్య పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా జెసి

బంగారుపాలెం, జూలై 29, మనం న్యూస్ : రేషన్ దుకాణాలకు నిత్యవసర వస్తువుల గోడౌన్ నుంచి ఇచ్చే వస్తువుల తూకాల విషయంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. జాయింట్ కలెక్టర్ శనివారం మధ్యాహ్నం బంగారుపాళ్యం మండలంలోని నిత్యావసర వస్తువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాల ద్వారా ఇచ్చే వస్తువుల వివరాలను జాయింట్ కలెక్టర్ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగారు. ఈ సందర్భంగా రేషన్ బియ్యంతో పాటు, కందిపప్పు, రాగులు, చక్కెర, గోధుమపిండి వంటి వస్తువులు ఇవ్వడం జరుగుతోందని సిబ్బంది జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాలకు సరఫరా చేసే వస్తువుల నాణ్యతను ఆయన పరిశీలించారు. తవనం పల్లి మండలం టి పుత్తూరు గ్రామానికి చెందిన రేషన్ షాపు డీలర్ బాలకృష్ణతో ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వస్తువుల నాణ్యత గురించి ప్రశ్నించారు. గతంలో కన్నా ఎంతో నాణ్యమైన వస్తువులు ఇస్తున్నారని ప్రతి ఒక్కరికి ఈ వస్తువులను చేర్చాల్సిన బాధ్యత ఎండియు ఆపరేటర్లపై ఉందని ఒకవేళ వారు సకాలంలో ఇవ్వకపోయినా రేషన్ దుకాణాలకు కొంత ఆప్షన్ ఇవ్వడం జరుగు తుందని ఆయన జాయింట్ కలెక్టర్కు వివరించారు. తూకాల విషయం లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని వస్తువుల సరఫరా చేసే వారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. బంగారుపాలెం గోడౌన్ పరిధిలో 100 షాపులు ఉన్నాయని వేగంగా పంపిణీ కార్యక్రమం గోడౌన్ నుంచి జరుగుతోందని మరో రెండు రోజులలో రేషన్ దుకాణాలకు పంపిణీ చేయడం పూర్తి అవుతుందని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కు తాసిల్దార్ బెన్ రాజ్ వివరించారు. గోడౌన్ లో వస్తువులను నిర్వహించిన తీరును జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై బియ్యం చంద్రబాబుతో పాటు గోడౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద.. కార్మికుల సంక్షేమానికి తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం

- మెస్ చార్జీలు పెంపుకై ప్రత్యక్ష పోరాటానికి మహిళా కార్మికులకు సన్నద్ధం కావాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా పిలుపు

నగరి, జూలై 29, మనం న్యూస్ : నగరి మండల పరిధిలోని మధ్యాహ్న భోజనం వర్కర్స్ సమావేశం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆ యూనియన్ నాయకులు కృష్ణవేణి అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా 85 వేల మంది పని చేసే జగనన్న గోరుముద్ద పథకం కార్మికులకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాల వల్ల మెస్ చార్జీలు పెంచకుండా, పెరిగిన నిత్యావసర వస్తువులు పరిగణలోకి తీసుకోకుండా జగనన్న గోరుముద్ద పథకం అమలు చేయాలని ఒత్తిడి చేస్తూ వారిని మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారని,తక్షణమే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థిలకు ఇచ్చే మెస్ ఛార్జీలు1 నుంచి 5 తరగతి పిల్లలకు 10,రూపాయలు, 6 నుంచి 10 చదివే పిల్లలకు 20 రూపాయలు పెంచాలి. ప్రభుత్వ పాటశాలలో పనిచేయు వంట కార్మికులకు వేతనాలు పెంచాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ,నాణ్యమైన యూనిఫామ్ ఇచ్చి , రిటైర్మెంట్ బెనిఫిట్ క్రింద 3 లక్షల రూపాయలు ఇవాలని డిమాండ్ చేశారు ,లేనిపక్షంలో ప్రత్యక్ష పోరా టానికి దిగుతామని ఎం ఈ ఓ ఆఫీస్ దగ్గర శుక్రవారం ధర్నా చేస్తామని,జిల్లా కలెక్టర్ కార్యాల యం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తం అని అన్నారు.అప్పటికి ప్రభుత్వం స్పందించక పోతే విజయవాడలో ఉన్న మిడ్ డే మిల్ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి స్తామని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కోదండయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటి యు సి నాయ కులు వేలన్ అనగరి నియోజకవర్గం అధ్యక్షులు హరీష్ మధ్యాహ్న భోజనం పదకం మండల కార్యదర్శి జమున అధ్యక్షులు కృష్ణ వేణి, మహాలక్ష్మి,వనిత కుప్పమ్మ కృష్ణమ్మ అలిమేలు సరసు మహిళ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి

కుప్పం, జూలై 29, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ 20వ వార్డులో తెలుగు మహిళలతో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి మహిళలందరికీ శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మహాశక్తి మేనిఫెస్టోని వివరించి, ప్రతి ఇంటికి కరపత్రాలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సోమశేఖర్ మాజీ వార్డ్ మెంబర్ నాను , మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు శారదమ్మ జనరల్ సెక్రెట రీ తిరుమగళ్ , 20వ వార్డ్ మహిళ అధ్యక్షురాలు ,జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

హెచ్‌పిబి సర్టిఫికెట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతం

తిరుపతి, జూలై 29, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగం, ఇండియన్ చాప్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ హెపటో పాంక్రియాటో బిలయరీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హెచ్.పి.బి. సర్టిఫికెట్ ట్రైనింగ్ ప్రొగ్రామ్- 2023, ఈ నెల 25 వ తేది నుండి 29 వరకు 5 రోజుల పాటు జరిగిన హెచ్.పి.బి. సర్టిఫికెట్ ట్రైనింగ్ ప్రొగ్రామ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డా వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసింది. శ్రీ పద్మావతి ఆడిటోరియంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి వైద్య సంస్థలకు చెందిన సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగపు వైద్య నిపుణులు 58 మంది పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రముఖ వైద్య సంస్థల నుంచే కాక బంగ్లాదేశ్ నుంచి వచ్చిన గాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులు ఈ కార్యక్రమంలో లివర్, పాంక్రియాటిస్, గాల్ బ్లాడర్, బైల్ డిటెక్టర్ తదితర అంశాలపై ఆధునిక వైద్య చికిత్స ప్రక్రియలపై విస్తృతంగా చర్చించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 65 మంది పి.జి. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.5 రోజుల పాటు హెచ్. పి.బి. సర్టిఫికేట్ ప్రొగ్రామ్ తమకు ఎంతో ఉపయుక్తంగా ఉందని ఇంతటి మంచి కార్యక్రమం ఏర్పాటుచేసిన స్విమ్స్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగానికి శిక్షణలో పాల్గొన్న పి.జి. వైద్య విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని బంగ్లాదేశ్. తదితర దేశాల ప్రతినిధులు స్విమ్స్ యాజమాన్యాన్ని కోరారు. 5 రోజులు శిక్షణ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని విధాల సహకరించిన టి.టి.డి.ఇ.వో. ఎ.వి. ధర్మారెడ్డికి, స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి సదా భార్గవికి స్విమ్స్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగం, ఇండియన్ చాప్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ హెపటో పాంక్రియాటో బిలయరీ అసోసియేషన్ సంయుక్తంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.శివరామకృష్ణ,డా. చంద్రమౌళి టీశ్వరన్, డా. బ్రహ్మేశ్వరరావు ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

యశస్వి టెస్ట్ ద్వారా రూ.2.50 లక్షల స్కాలర్‌షిప్

వరదయపాలెం, జూలై 29, మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యశస్వి టాలెంట్ టెస్టు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సహజ సంపద సంస్థ వ్యవస్థాపకులు పోచినేని సురేష్ నాయుడు పిలుపు నిచ్చారు. వరదయ్యపాళెంలోని డైనమిక్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద విద్యార్థులను గుర్తించి, వారి చదువులను ప్రోత్సహించడం కోసం ఈ పరీక్షను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా దేశ వ్యాప్తంగా 30,000 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ఎంపిక చేసి రెండేళ్ల పాటు స్కాలర్షిప్పులు అందించనుందన్నారు. 9వ తరగతి వారికి రూ. 75,000, 11వ తరగతి చదివే వారికి రూ.1,25,000 చొప్పున ఏటా స్కాలర్ షిప్ అందించనుందని తెలిపారు. సెప్టెంబర్ 29న జరిగే ఈ పరీక్ష కోసం ఆగస్టు 8 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని, ఆ తర్వాత మార్పులు, చేర్పులను 16వ తేదీ వరకు అనుమతిస్తారని వెల్లడించారు. ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఆబ్జెక్టివ్ తరహాలో పరీక్ష ఉంటుందన్నారు. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు చొప్పున వంద మార్కులకు పరీక్ష నిర్వహిస్తుండగా, ఇందులో మ్యాథ్స్ కు సంబంధించి 30, జనరల్ నాలెడ్జ్ కు సంబంధించి 20, సైన్స్, సోషల్ సైన్స్ కు సంబంధించి 25 చొప్పున మార్కులకు ప్రశ్నలుంటాయన్నారు. తప్పు సమాధానాలు రాసినా నెగటివ్ మార్కులు లేవని, అలాగే ఎంట్రీ ఫీజు

చెల్లించాల్సిన అవసరం కూడా లేదన్నారు. వార్షికాదాయం రూ. 2.5 లక్షలకు మించని ఓబీసి, ఇబీసి, డీనోటిఫైడ్, సంచార జాతుల పిల్లలకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. దరఖాస్తుతో పాటు మొబైల్ నెంబర్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డ్ లింక్ చేసిన బ్యాంక్ ఖాతా, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమర్పించాలని వెల్లడించారు. దీనికి సంబంధించి ఏవైనా సందేహాలుంటే తమను 9000487879 నెంబర్లో సంప్రదించవచ్చని సూచించారు.

మునిసిపాలిటిలో జగనన్న సురక్షలో మునిసిపల్ చైర్మన్ సుధీర్

కుప్పం, జూలై 29, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ లోని 1,2, వార్డులకు సంబంధించిన సామగుట్టపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్లు జగన్, మునిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది,ముఖ్య అతిథిగా విచ్చేసిన కుప్పం ఇంచార్జ్ జిల్లా అధ్యక్షులు చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ శ్రీ భరత్ మరియు మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ హాజరయ్యారు, భరత్ మాట్లాడుతూ సంక్షేమశీ, అభివృద్ధి దిశగా ముందుకెళుతున్న మన జగనన్నను అందరూ ఆశీర్వదించాలని తెలిపారు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను మరియు పార్లమెంట్ సభ్యులు రెడ్డెప్ప గారిని గెలిపించాలని కోరారు, అదేవిధంగా డా.సుధీర్ మాట్లాడుతూ మనందరికీ అందుబాటులో ఉన్న మన భరత్ ని మరియు రెడ్డప్ప ని గెలిపించుకోవాలని కోరారు, వాలంటీర్లు అందరూ వారి కేటాయించిన 50 ఇంట్లో ప్రతి ఒక్కరికి కావలసినటువంటి సర్టిఫికెట్లు క్యాస్ట్, ఇన్కమ్, నేటివిటీ, బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు రెవిన్యూ కి సంబంధించినటువంటి ముటేషన్, వన్ బి, అడంగల్ ఇటువంటి సుమారు 11 సర్టిఫికెట్లు వారికి ఫ్రీగా డబ్బులు తీసుకోకుండా సచివాలయంలో అందిస్తున్నారు, మీరు ప్రతి ఒక్కరు మీకు మంచి చేసే మన అందరి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, ఎక్స్ సింగల్ విండో చైర్మన్ మునిరత్నం, కౌన్సిలర్ హంస సోమశేఖర్, నాగ రాజు, రాజ్ కుమార్ ఆంజనేయ గుడి చైర్మన్ కుమరేష్, మరియు కోఆప్షన్ మెంబర్, పార్టీ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, బూత్ ఏజెంట్లు, సచివాలయ కన్వీనర్లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, సామగుట్టపల్లి, మరియు శీగలపల్లి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు మరియు మున్సిపాలిటీ సిబ్బంది, జగనన్న సురక్ష కోఆర్డినేటర్స్ కుమార్ మరియు కృష్ణ ,మరియు ఆశ వర్కర్లు, ఏ ఎన్ ఎం, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు, ప్రజలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

స్వామి వారి సన్నిధిలో ఉప లోకాయుక్త న్యాయమూర్తి

కాణిపాకం, జూలై 29, మనం న్యూస్:. శ్రీ స్వామి వారి దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర ఉపలోకయుక్త న్యాయమూర్తి జస్టిస్ ఖ.చీ. ఫణీంద్ర, స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు ఎస్వి కృష్ణారెడ్డి, సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణగిరి శ్రీవారి పాదాల వద్ద ఛత్రస్థాపనోత్సవం

తిరుమల,జూలై 29, మనం న్యూస్: తిరుమలలోని నారాయణగిరి శ్రీవారి పాదాల వద్ద జూలై 30వ తేదీ ఆదివారంఛత్రస్థాపనోత్సవంజరుగనుంది. ఏడాదికోసారి ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా నారాయణగిరిలోని శ్రీవారి పాదాలకు తిరుమంజనం నిర్వహించేందుకు ఆలయంలోని బంగారు బావి నుండి తీర్థాన్ని తీసుకుంటారు. తిరుమల శ్రీవారి ఆలయంలో రెండవ గంట తర్వాత పూజ సామాగ్రి, పుష్పాలు, నైవేద్యానికి ప్రసాదాలు సిద్ధం చేసుకుంటారు. రంగనాయకుల మండపం నుండి గొడుగులతో మంగళవాయిద్యాల నడుమ మహాప్రదక్షిణంగా మేదరమిట్ట చేరుకుంటారు. అక్కడినుండి అర్చకులు నారాయణగిరి శిఖరం చేరుకుని బంగారుబావి నుండి తెచ్చిన తీర్థంతో శ్రీవారి పాదాలకు తిరుమంజనం నిర్వహించి, అలంకారం, పూజ, నైవేద్యం సమర్పిస్తారు. తదనంతరం వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించి, శ్రీవారి పాదాల చెంత గొడుగును ప్రతిష్ఠించి, భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తారు.పురాణ ప్రాశస్త్యం తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయ ణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామివారు మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకుని ప్రతి ఏటా శ్రావణ శుద్ధ ద్వాద శినాడుఛత్ర స్థాపనోత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవానికి మరో నమ్మకం కూడా ఉంది. సాధారణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్ఠిస్తారు.

ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన

శ్రీకాళహస్తి రూరల్, జూలై 29, మనం న్యూస్ : ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్స వం సందర్భంగా చైల్ రైట్స్ అండ్ యు (క్రై) సంస్థ, సహకా రంతో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రయాణీకు లకు అవగాహన కల్పిం చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రయాణి కులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రగతి సిబ్బంది మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది తప్పి పోయిన పిల్లలు, బాల కార్మికులు, అపహరణ, వాణిజ్య పరమైన లైంగిక దోపిడీ అన్నారు. పిల్లలపై ఇతర నేరాల వంటి సమస్యలతో లోతుగా ముడిపడి ఉన్న అంశమని అక్రమ రవాణాను అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తల్లితండ్రులు, పిల్లలు మరింత అప్రమత్తంగా ఉంటూ అక్రమ రవాణాకు గురి కాకుండా ప్రతి ఒక్కరు వారిని వారి పిల్లలను కాపాడుకోవాలని, అపరిచిత వ్యక్తులు లేదా అనుమా నాస్పదంగా ఉన్నవారిని చూసినట్లయితే వెంటనే క్రింద తెలిపిన పోలీస్ కంట్రోల్ రూమ్ - 100కు, దిశా హెల్ప్ లైన్ -1056, చైల్ హెల్ప్ లైన్- 1098 వారికి తెలుపాలని కోరారు. కార్యక్రమంలో ప్రగతి సిబ్బంది ప్రభాకర్, శిరీష, రామ చంద్ర మరియు వెంకటేష్ పాల్గొన్నారు.

కనీస వసతులు లేని జగనన్న కాలనీలు

బుచ్చినాయుడు కండ్రిగ, జూలై 29, మనం న్యూస్: వైసిపీ ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీలకు కనీసవసతులు లేవని జనసేన చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు ఆరోపించారు. శనివారం మండలం లోని తలారి వెట్టు, యన్.టి.ఆర్ నగర్ పరిధిలోని జగనన్న కాలనీలను పరిశీలించారు. అనంతరం తడ శ్రీనివాసులు మాట్లాడుతు చెరువులకు లోతట్టు ప్రాంతంలో కానీసం మౌలిక సదుపాయాలు కూడా లేని ప్రదేశం లో జగనన్న ఇల్లుల కాలనీ ఇవ్వడం చాలా బాధాకరం అన్నారు. కనీసం ఇచ్చిన స్థాలలో కూడా గుంతలు బెస్ మట్టానికి పరిమతం అయ్యాయి తప్ప ఇళ్లు నిర్మాణానికి నోచుకోలేని పరిస్థితి. అక్కడ ఇళ్లు కట్టుకోలేక చిత్తూరు జిల్లాలో 6000 మంది పై చిలుక అనాసక్తక చూపుతున్నారన్నారు. భూ సేకరణ పేరుతో ప్రభుత్వాన్ని మోసం చేసి వైసిపి నాయుకులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో జనసేన నాయుకులు రాఘవేంద్ర, శ్రీధర్, కిరణ్, సాగర్, శేఖర్, హేమభూషన్,రాజేష్,నవీన్ కుమార్, సాయికిరణ్, జయకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

జలాశయాల్లా మారిన జగనన్న కాలనీలు

- జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయకర్త డా.మైఫోర్స్ మహేష్

మదనపల్లి ప్రతినిధి, జూలై 29, మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీ ప్రాంతాలన్నీ జలాశయాలను తలపిస్తున్నాయని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయకర్త, స్టేట్ ఫైనాన్స్ కమిటీ మెంబర్ డా.మైఫోర్స్ మహేష్ ఎద్దేవా చేశారు. శనివారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జగనన్న కాలనీల పేరుతో ప్రభుత్వం పేదలకు చేస్తున్న మోసాలను బయట పెట్టాలానే ఉద్దేశంతో జగనన్న కాలనీల పరిస్థితిపై జనసేన సోషల్ మీడియా క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జలమయ మైన జగనన్న కాలనీలను జనసేన నాయకులతో మైఫోర్స్ మహేష్ పలు ప్రాంతాలను సందర్శించి ఫోటోలను, వీడియోల ద్వారా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరుతో వైకాపా ప్రభుత్వం పేదలను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. మదనపల్లి పరిసర ప్రాంతాలలోని ఏ జగనన్న కాలనీలోకి వెళ్ళినా కాలనీలు పూర్తిగా జలమయమై జలాశయాలను గుర్తు చేస్తున్నాయన్నారు. కనీ సం పునాది కూడా వేయలేని పరిస్థితుల్లో పేద ప్రజలు ఇబ్బందులు

పడుతున్నారన్నారు. అలాగే గుట్ట ప్రాంతాల్లో బండ ఉన్న కారణంగా పలువురి పేదలు గుణావర్ధనం కూడా వేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం గుణావర్ధనానికే రెండు, మూడు లక్షలు ఖర్చు అవుతోందని ప్రజలు తమవద్ద వాపోతున్నారన్నారు. ఈ విధంగా గృహ నిర్మాణానికి అనువుగాని స్థలాలలో పేదలకు వైకాపా ప్రభుత్వం స్థలాలను కేటాయించి చేతులు దులుపుకుందని దుయ్యబట్టారు. ఇలాంటి సమస్యలను, పేద ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులను వెలికి తీసి బయట ప్రపంచానికి తెలియజేయడమే జనసేన పార్టీ ముఖ్య ఉద్దేశమన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు, అధికారులు పేద ప్రజలకు మంచి అనువైన స్థలాలను కేటాయించి, వారు సదరు స్థలంలో అన్ని సౌకర్యాలతో ఇల్లు కట్టుకునేందుకు అవకాశం కల్పించాల్సిందిగా జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అలా కాని పక్షంలో భవిష్యత్తులో పేదల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ శాంత రెడ్డికి స్వాగత శుభాకాంక్షలు

- ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి శ్రీధర్
- ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం,పోటీలు బహుమతులు

తిరుపతి, జూలై 29, మనం న్యూస్ : ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ శాంతారెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా చైర్మెన్ నివాసం వద్ద ఆమెనుకాలసిఒలంపిక్ అసోసి యేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కార్యదర్శి ఆర్. శ్రీధర్ స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సాయంకాలం నాలుగు గంటలకు తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ శాంత రెడ్డి అమెరికా పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకొని భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షు లు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మరియు ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీధ ర్ పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కోశాధికారి సాయికుమార్ మరియు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వివిధ అంశాలలో క్రీడా పోటీల్ని నిర్వహిం చనున్నామని, అలాగే అదేరోజున బహుమతులు ప్రధానం చేయను న్నామని తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్, అధ్యక్ష లు, కార్యదర్శులు తెలిపారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి, జూలై 29, మనం న్యూస్. : హైదరాబాదులో ఆగస్టు రెండవ వారంలో నిర్వహించనున్న విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు కోరారు. శనివారం ఏర్పేడు మండలం కొత్త వీరాపురం, మునగల పాలెం, రేణిగుంట మండలం అంకమ్మనాయుడు మిట్ట గ్రామం, కరకంబాడి గ్రామ సన్నాహక సభలు ఇర్ల రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా ఇంచార్జ్ వెంబడి రాధాకృష్ణ మాదిగ, ఎంఎస్పీ తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమరనాథ వడ్డెర, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను జయప్రదం చేయడానికి ప్రతి గ్రామం నుంచి తరలిరావాలన్నారు. మాదిగల చిరకాలపు కోరిక ఎస్సీ వర్గీకరణ అన్నారు. వర్గీకరణ లేదంటే మనం ఎంత నష్టపోతాం అన్నారు. వర్గీకరణ కోసమే హైదరాబాదులో విశ్వరూప సభ జరుపుతున్నామన్నారు. ఈ సభకు సుమారు 25లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తు న్నామన్నారు. జన సమీకరణ కోసం గ్రామాలు తిరుగుతున్నా మన్నారు. మూడు దశాబ్దాలుగా చేస్తున్నటువంటి పోరాటాన్ని అంతిమ పోరాటంగా ప్రయాణించాలని యువతని బలోపేతం చేస్తున్నామన్నారు. మందకృష్ణ మాదిగ గారు చేస్తున్న పోరాటా లను సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తున్నా మన్నారు. సన్నాహక సభలను నిర్వహించుకుంటూ మండల కమిటీలో భాగంగా ఏర్పేడు మండల ఇన్చార్జిగా పరుసపాకం పరుశురాం మాదిగ, మండల కో-ఇన్చార్జిగా మంద వినీత్ మాదిగ. అదే విధంగా రేణిగుంట మండలం ఇన్చార్జిగా అందే యువరాజు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ తిరుపతి జిల్లా నాయకులు నరేష్ వడ్డెర, వివిధ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధికి చిరునామా నారా చంద్రబాబునాయుడు

- ఎమ్మెల్సీ భరత్ తెలుసుకోవాలి
- కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా

కుప్పం, జూలై 29, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శికుప్పం నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు అని అభివృద్ధికి సంక్షేమానికి చిరునామా చంద్రబాబు అని కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ మరియు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మాట్లాడటం బట్టి చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయన్నారు.ఈ నాలుగు న్నర ఏళ్ళ కాలంలో కుప్పంలో మీరు చేసిన అభివృద్ధి ఒక్కటైనా ఉంటే చెప్పండి అని సూటిగా ప్రశ్నించారు కేవలం పేదవారి భూములను కబ్జా చేయడం పేదవారు తమ గళం విప్పితే వారిపై అక్రమ కేసులు బనాయించడం తప్ప ఇంకొకటి కుప్పంలో అభివృద్ధి లేదన్నారువైసీపీ ప్రభుత్వంలో క్యాస్ట్ ఇన్కమ్ నేటివిటీ బర్త్ సర్టిఫికెట్లకు వైసిపి నాయకుల సూచనలతో ప్రజల దగ్గర వేల రూపాయలు అధికారులు తీసుకోవడం ప్రజలందరూ గమని స్తున్నారు అన్నారుకంటి తడుపు చర్యగా ప్రజలను మభ్యపెట్టే దిశగా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారువచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గ ప్రజలు లక్ష మెజార్టీతో చంద్ర బాబు గారిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారుఈ కార్యక్ర మంలో తెలుగు యువత నాయకులు నరేష్యూనిట్ ఇంచార్జ్ డికేపల్లి నబీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మునికృష్ణ మరియు బాబు పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డి పథకాలను రద్దు చేస్తామని చెప్పగలవా?

- చంద్రబాబుకు రాజారెడ్డి ప్రశ్న

తిరుపతి, జూలై 29, మనం న్యూస్: తను అధికారంలోనికి వస్తే జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పేద ప్రజల సంక్షేమ పథకాలను రద్దు చేస్తానని మీ మ్యానిఫెస్టోలో పెట్టి ప్రజలకు చెప్పగలవానని వై ఎస్ ఆర్ టీ యూ సీ తిరుపతి, నెల్లూరు, కడప జిల్లాల ఇంచార్జి నారపరెడ్డి రాజారెడ్డి టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని ప్రశ్నించారు. శనివారం ఉదయం నెల్లూరు వైఎస్ఆర్సీపి కార్యాలయంలో జరిగిన విలేక రుల సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సర్వత్వం ముఖా భివృద్ధి చెందుతుందని కేంద్ర నివేదికలు చెబుతుంటే ప్రతిపక్షాలు కొన్ని పత్రికలు మాత్రం అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని ఆయన మండి పడ్డాడు ఏపీ ఇమేజ్ను దెబ్బతీసే కుట్రలను పౌర సమాజం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని గత టీడీపీ ప్రభుత్వం లో పాపాలు మరింత కష్టాలకు నెట్టాయని చెప్పారు. బిల్డింగులు, పరిశ్రమలు, వంతెనలు కట్టడం తో పాటు పేదవాడి వినియోగ స్థాయి పెరిగినప్పుడే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సామాజిక న్యాయం దిశగా పయనిస్తుందని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోనికి వచ్చినప్పటి పరిస్థితులు ఇప్పటి పరిస్థి తులు బేరీజు వేసుకుంటే మార్పు స్పష్టంగా కనబడుతుందని అన్నారు. చిన్న రాష్ట్రం అయినప్పటికీ దేశానికి ఆర్థిక శక్తిని అందించడంలో ఏపీ కీల కంగా మారిందని తెలిపారు. ఆర్బిఐ, నీతి అయోగ్, సోసియో ఎకనామిక్ రిపోర్ట్ ఇలా అన్ని నివేదికల్లో నాలుగేళ్లుగా ఏపీ సాధిస్తున్న అభివృద్ధి కనబడుతోంది. ఎటువంటి అవినీతికి తావు లేకుండా నాలుగేళ్లలో 3.26 లక్షల కోట్ల సంక్షేమ్మాని ప్రజలకు అందించడం చరిత్రలోనే ప్రథమం అని అన్నారు. ఫలితంగా పేదలు ఆర్థిక పరిపుష్టి సాధించారు, వారికి కొనుగోలు శక్తి పెరిగింది. ఫలితంగా 16.22% స్థూల జాతి ఉత్పత్తి (జిడిపి) వృద్ధిరేటులో ఏపీ దేశంలోని అగ్రస్థానంలో కొనసాగుతుంది. దేశంలో అత్యధిక ప్రభుత్వ ఆసుపత్రిలో సామాన్య ప్రజలకు కార్పొరేట్ వైద్యం ఏపీలోనే లభిస్తుంది. పరిశ్రమలు నెట్ ఆసెట్ విలువలో దక్షిణాది టాపులో ఫ్యాక్టరీల సంఖ్యలు దేశంలో నాలుగు స్థానం, చిన్న మధ్య తరహా పరిశ్రమల యూనిట్లలో రెండవ స్థానం, ఎగుమతుల్లో 9 నుంచి 4వ స్థానానికి వచ్చింది. ఇంత అభివృద్ధి జరిగింది కాబట్టి 2018 -19 సంవత్సరంలో తలసరి ఆదాయం రూ 1.50 లక్షల ఉంటుంది ఇప్పుడు 2.30 లక్షలకు పెరిగింది. పేదరికం 6.6 శాతానికి దిగి వచ్చింది. కోవిడ్ సంక్షోభంలోనూ రాష్ట్రాన్ని సమర్థంగా నడిపించిన తీరు సీఎం జగన్ దర్శనిగతకు అద్దం పట్టిందని అన్నారు. సంక్షేమ ఫలితాలు లేకుంటే కోవిటి సమయంలో ప్రజా జీవితం తలకిందులయ్యేవని అన్నారు. ఏపీలో బాధ్యతాయుత మీడియా సైతం అభివృద్ధి లేదని ప్రచారం చేయడం సిగ్గుచేటు నిత్యం పత్రికల్లో వచ్చే వార్తలను చూసి ఏపీ అభివృద్ధి పై వాస్తవాలు తెలుసుకునేందుకు అధ్యయనం చేయాలని మేధావులకు

పిలుపు నిచ్చారు. 14 సంవత్సరాలలో ఒక ఇంటి పట్టా కూడా చంద్రబాబు నాయుడు ఇవ్వలేదు. సీఎం జగన్ 21 వేల కోట్లతో 30 లక్షలు పైగా ఇల్లు కట్టిస్తున్నారు అసైన్ భూములకు హక్కులు ఇచ్చారు అమరావతిలో ఇప్పుడు 50 వేల పట్టాలతో మూడు లక్షల కోట్ల ఆస్తి పేదలకు ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల కుప్పగా మార్చేస్తే సీఎం జగన్ అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు చంద్రబాబు 2.64 లక్షల కోట్లు అప్పు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 1.77లక్షల కోట్లు మాత్రమే అప్పు తెచ్చింది కానీ ఎల్లో మీడియా ప్రతిపక్షాలు 10 లక్షల కోట్ల అప్పు అంటూ దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలు గతంలో ఎప్పుడు లేవు అప్పట్లో తెచ్చినట్టు చెపుతున్న అప్పు ఎటు పోయిందని ఎవరూ అడగలేదు, టిడిపిలో సంపద పంపిణీ కొంత మంది చేతుల్లోనే ఉంది ఇప్పుడు ప్రజల చేతులకు వెళ్ళింది సామాజిక మార్పు ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యం జిడిపి పెరిగిందంటే ప్రజాజీవనం బాగుపడినట్టే రాష్ట్రముల పేదరికం తగ్గింది అంటే సామాజిక న్యాయం కచ్చితంగా జరిగింది ప్రస్తుతం ప్రభుత్వం గత ఏడాదిక ఏకంగా 44 వేల కోట్లు సామాజిక న్యాయానికి ఖర్చు చేసిందని తెలిపారు ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో పయనిస్తుంటే అబద్ధ ప్రచారం చేసే మీడియాను అందరూ ఎండ కట్టాలి. రాష్ట్రంలో గ్రామీణ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని పాలన సాగుతోంది పారిశ్రామిక రంగం వృద్ధి గతంలో 3.2 శాతం ఉంటే ఇప్పుడు 12 శాతానికి పెరిగింది. ఒకప్పుడు 60 వేల ఎం ఎస్ ఎం ఈ లు ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 1.10 లక్షల చేరింది 10 లక్షల పైగా ఉద్యోగాలను మేలు జరిగింది. 600 పెద్ద పరిశ్రమలు లో ఆరు లక్షల పైగా ఉపాధి వచ్చిందని తెలిపారు. జోనల్ ఇంచార్జి గా నియమించబడి ప్రథమ సారి నెల్లూరుకు వచ్చిన రాజారెడ్డిని నెల్లూరు వై ఎస్ ఆర్ టీ యూ సీ జిల్లా నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ ఆర్ టీ యూ సీ జిల్లా అధ్యక్షులు ఎన్. ముత్యం గౌడ్, రాష్ట్ర నాయకులు మండ్ల రాజేష్ కుమార్, వై ఎస్ ఆర్ టీ యూ సీ రాష్ట్ర కార్యదర్శి కే. కుమార్ పాల్ పాల్గొన్నారు.

కళలకు జీవాన్నిద్దాం

- కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి

చిన్నగొట్టిగల్లు, జూలై 29, మనం న్యూస్ : ప్రతిఒక్కరూ కళలకు జీవాన్నిచ్చేలా ప్రోత్సహిద్దామని భాకరాపేట శ్రీ సాయిరాం హై స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం అభినయ ఆరట్స్ 23వ వార్షికోత్సవ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థుల నృత్య కళలకు తిరుపతి మహతి ఆడిటోరియం వేదికగా మారింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం కళలకు పుట్టి నిల్లు వంటిదన్నారు. చిత్రాలేఖనం, శిల్ప, నృత్య, సంగీతం, కవిత్వం వంటి లలిత కళలను ప్రోత్సహిస్తున్న భారతదేశం ప్రపంచం దేశాల కంటే గొప్పదన్నారు. మందులకు కూడా నయం కానీ ఎన్నో రోగాలు ఒక సంగీతం కళతో నయం అవుతుందంటే కళలకు ఉన్న గొప్పధనం అలాంటిదన్నారు.నేడున్న అజంతా ఎల్లోరా గుహల శిల్పాలకు తమ కళా నైపుణ్యముతో కళాకారులు జీవాన్ని ఉట్టిపడేలా రాతిశిలలను చెక్కారని అన్నారు. సమాజసభలో నృత్య కళాకారులు తమ అభినవా న్ని ప్రదర్శిస్తూ పలువురిని ఆకట్టుకుంటారన్నారు. అలాంటి సాంస్క ృతిక కళా ప్రదర్శనలు సమాజ నాగరికతకు తోరణా లు అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా,కళలకు జీవాన్ని ఇచ్చే కళాకారులను ప్రోత్సహించడం శుభ పరిణామం అన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేలాగా ప్రోత్సహిం చడం శ్రీ సాయి రాం పాఠశాల ఎప్పుడు అందరి కంటే ముందుంటుంది అన్నారు. పాఠశాల యాజమాన్యం కృషి వల్లే విద్యార్థులు నేడు తమ ప్రతిభ ను చాటుతూ అన్ని రంగాలలో ముందుంటున్నారని అన్నారు. మహతి ఆడిటోరియంలో జరిగిన నృత్య ప్రదర్శనలో శ్రీ సాయిరాం పాఠశాల విద్యార్థులు కెఖ్వి కేక మనిపించేలా తమ ప్రతిభను కన పరచి, ప్రత్యేకతను చాటుకున్నారు. అనంతరం వారికి హనుమా అవార్డు బహుమతులను మెమంటోలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో సుభాషిని, కవిత, అరుణ, గౌసియా మహిత మస్తాన్ షాహిద్ గౌతమ్ ప్రవళిక అమల పుష్పలత పూజ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

- అధ్యక్షులుగా బి.ముని కృష్ణ నాయుడు

తిరుపతి, జూలై 29, మనం న్యూస్ : తిరుపతి లయన్స్ క్లబ్ 2023 24 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ,అధ్యక్షులుగా బి.ముని కృష్ణ నాయుడు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం రోజున స్థానిక తిరుపతిలోని బీమాస్ డీలక్స్ హోటల్ నందు తిరుపతి లయన్స్ క్లబ్ 2023 - 24 సంవత్సరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడి నది. అధ్యక్షులుగా: బి.ముని కృష్ణ నాయుడు. కార్యదర్శి: ముబారక్ భాషా. ట్రెజరర్: వినోద్ వెంకటాచలం. ఉపాధ్యక్షులుగా నాగరాజ నాయుడు ,ప్రదీప్ కుమార్, చైతన్య తేజ్.అదనపు కార్యదర్శిగా కె ఎస్ ప్రసాద్.మెంబర్షిప్ కమిటీ చైర్మన్ : డాక్టర్ కే. రాజేంద్రప్రసాద్.సర్వీస్ చైర్పర్సన్: సుబ్రహ్మణ్యం.మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్: జి. సురేష్.క్లబ్ అడ్మినిస్ట్రేటర్: చిత్రమోహన్. మరియు15 మంది డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగినది .నూతన కార్యవర్గాన్ని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నటువంటి డిస్టిక్ 317 ఈ మాజీ గవర్నర్ డాక్టర్ టీవీఎస్ ఆర్ కె వి ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగినది .అనంతరం జగన్మాత చర్చి ఆవరణలో ఉన్నటువంటి వృద్ధాశ్రమ నిర్వాహకులకు వంట సరుకు లు, బియ్యం, బిస్కెట్లు తదితర వస్తువులను క్లబ్ సభ్యులు రాజేంద్ర ప్రసాద్ ఉచితంగా వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా రెండో సారి అధ్యక్షులుగా ఎన్నికైన ముని కృష్ణ నాయుడు మాట్లాడుతూ తిరుపతి లయన్స్ క్లబ్ స్థాపించి 59 సంవత్సరాలు పూర్తయి 60 వ సంవత్స రములోకి అడుగు పెట్టడం జరిగినది. తిరుపతి క్లబ్బు 60 వ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం నా పూర్వజన్మ సుకృతమని సంతోషం వ్యక్తం చేశారు. డిస్టిక్ లోనే సీనియర్ క్లబ్ తిరుపతి క్లబ్ అని తెలిపారు.క్లబ్బు సభ్యులు అందరి సహకారంతో పట్టణ ప్రాంతాలే కాకుండా, ఈ సంవత్సరం రూరల్ ప్రాంతాల్లో కూడా విరివిగా మెడికల్ క్యాంపులు డయాబెటిక్ ,ఐస్క్రీనింగ్ పరీక్షలు ,క్యాన్సర్ పై అవగాహన, దంత సమస్యల పరీక్షలు,

గుండె సంబంధిత వ్యాధులు పలు రకాల క్యాంపుల ఏర్పాటుకు ప్రణాళి కలు సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి స్మార్ట్ సిటీ అధ్యక్షులు సోమయ్య, లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ,పీలేరు క్లబ్ అధ్యక్షులు సురేంద్ర నాథ్ రెడ్డి. క్లబ్ సభ్యులు :మోహన్ సుందరం, ఎమ్మార్ చంద్రన్, నిర్మల, సులోచన, ఎమ్మార్ రాజా ,అన్నం సురేష్ బాబు, పద్మనాభం ,లోకేష్ బాబు, వీరాంజనేయులు, సాకం కృష్ణమూర్తి, సంపత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రామనాథస్వామిని దర్శించుకున్న ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, జూలై 29, మనం న్యూస్ : తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో రామ నాథ స్వామి నీ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూ రు తారక శ్రీనివాసులు, పాలకమండలి సభ్యు లు శనివారం దర్శించుకున్నారు. తమిళ నాడులోని పలు ఆలయాలను సందర్శిస్తూ అక్కడి పరిస్థితులు, భక్తులకు కల్పిస్తున్న వసతులపై అధ్యయనం చేస్తూన్నారు. ఆ క్రమంలోనే వారు రామేశ్వరం లోని ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు.

ముక్కంటిని దర్శించుకున్న ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్

శ్రీకాళహస్తి, జూలై 29, మనం న్యూస్: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా దేవరకొండ శాసనసభ్యులు రవీంద్రకుమార్ నాయక్ కుటుంబ సమే తంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వర బాబు వీరికి ఘనంగా స్వాగతం పలికారు. రవీంద్రకుమార్ నాయక్ మొదట రూ.5వేలు ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ఏఈవో సతీష్ మాలిక్ వీరికి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మౌలిక వసతులు కరువు

- జగనన్న కాలనీ చుట్టూ వర్షపు నీరు
- వర్షపు నీటితో అల్లాడుతున్న కాలనీవాసులు
- మాధవరం జగనన్న కాలనీ వాసులకు ఎన్ని కష్టాల్లో!
- రాజంపేట జనసేన యువ నాయకులు అధికారి దినేష్

సిద్ధవటం, జూలై 29, మనం న్యూస్ : జగనన్న కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు అస్తవ్యస్తలకు గురవుతున్నారని రాజంపేట జనసేన యువ నాయకుడు అతికారి దినేష్ పేర్కొన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జగనన్న ఇంటి నిర్మాణాలపై శనివారం సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని జగనన్న కాలనీలో డిజిటల్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ రోడ్లు కూడా సరిగా లేని పరిస్థితి అని, జగనన్న కాలనీకి వచ్చే రైల్వే తూము కింద నీరు నిల్వ ఒక చెరువుకుంటలా ఉందని శాశ్వత పరిష్కారం చేయాలని ఒకసారి వీరి సమస్యలు రాజంపేట శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున రెడ్డి ఈ ప్రాంతాన్ని పర్యటిస్తే జగనన్న కాలనీ వాసుల సమస్యలు తెలుస్తుందన్నారు. ఆటోలు కార్లు కూడా వచ్చే పరిస్థితి లేదని జగనన్న కాలనీ వాసులకు బోలెడు కష్టాలు ఉన్నాయని మాధవరం నుండి దాదాపు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చావని వర్షాలు సరిగా రాకముందే ఇలా అవస్థలు పడుతున్నారు వర్షాకాలంలో వీరి పరిస్థితి ఏమిటి అని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారాలు మానుకొని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య లీగల్ అడ్వర్టైజర్ కరుణాకర్ సిద్ధవటం మండల అధ్యక్షులు రాజేష్, ఎంనాగరాజా మౌలాలి బాబి తదితర జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

టిడిపి నేత మృతికి సంతాపం వ్యక్తం చేసిన నేతలు

రామకుప్పం, జూలై 29, మనం న్యూస్ : రామకుప్పం మండలం ఉన్సీగానిపల్లి గ్రామపంచాయితీ ఆణిగానూరు గ్రామానికి చెందిన టి.డి.పి నేత వెంకటమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది ఈమె మృతిపట్ల టి.డి.పి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ప్రగాఢసానుభూతి తెలియాజెసి 10 వేలు ఆర్థిక సాయం అందించాలని నేతలకు ఆదేశించడడంతో మండల పార్టీ అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు మునస్వామి నేతలు రామమూర్తి జయశంకర్ కృష్ణారెడ్డి లు బాధిత కుటుంబసభ్యులకు 10 వేలు అర్థిక సహాయం అందిందించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో నేతలు మహేంద్ర మనీషా బీరప్ప సుభాష్ శంకర్ చలం మునేగౌడు శ్రీనివాసులురెడ్డి షణ్ముగాం వెంకట్రామారేడ్డి తదితరులు పాల్గొన్నారు

మునిసిపాలిటీలో భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమం

కుప్పం, జూలై 29, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ సంబంధించి కొత్తపేట 11వ క్లస్టర్ 5వ యూనిట్ పరిధిలోని 13వార్డు మరియు 14వార్డు 15వార్డు లలో తెలుగు మహిళల లీడర్ల తో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పధకాలు ,మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి మహిళలందరికీ శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మహాశక్తి మేనిఫెస్టోని వివరించి, ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు శారదమ్మ, జనరల్ సెక్రెటరీ తిరుమగళ్ బూత్ ఇంచార్జ్ చీ. ఖ. మణి యూనిటీ ఇన్చార్జ్ అప్పు ముఖేష్ పాల్గొన్నారు.

మదనపల్లె మార్కెట్లో టమాటా రికార్డు మోత.. కిలో రూ.196

మదనపల్లె , జూలై 29, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మార్కెట్లో టమాటా ధర రికార్డు మోత మోగింది. శనివారంకిలో నాణ్యమైన టమాటా రూ.196 పలికింది. అత్యల్పంగా కిలో రూ.140 ధరను నమోదు చేసింది..దీంతో వినియోగదారుల్లో గుబులు మొదలైంది.మదనపల్లె మార్కెట్కు శనివారం కేవలం 253 టన్నుల సరకు మాత్రమే వచ్చింది. బయట ప్రాంతాల్లో దిగుబడి లేకపోవడం, మదనపల్లె ప్రాంతంలో సీజన్ చివరి దశ కావడం వంటి కారణాలతో ధరలు రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయని వ్యాపారులు, అధికారులు చెబుతున్నారు. మదనపల్లె మార్కెట్లో మొదటి రకం కిలో టమాటా రూ. 160 – రూ. 196, రెండవ రకం రూ.120 – రూ.156 వరకు పలికింది. 25 కేజీల బుట్ట ధర రూ.4500 – రూ 4900తో వ్యాపారులు కొనుగోలు చేశారు..

నేడు రేపు పాలేటమ్మ జాతర

సోమల, జూలై 29, మనం న్యూస్ : సోమల మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ పాలేటి గంగమ్మ జాతర ఆది, సోమవారాలలో నిర్వహించడానికి సిద్ధం చేసినట్లు జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు నరసింహులు శనివారం తెలిపారు. ఆయన వివరాల మేరకు ఆదివారం ఉదయం సిద్ధ పూజ మధ్యాహ్నం నుంచి అమ్మవారికి అభిషేక పూజలు రాత్రికి చాందిని బండ్ల ఊరేగింపు ఉంటుందన్నారు. సోమవారం ఉదయం నుంచి పొంగళ్ళు సమర్పణ, భక్తుల పూజలు జరుగుతాయని అన్నారు. రాత్రికి ఎగువ పల్లె లో నిర్వహించే దోపు ఉత్సవంతో జాతర ముగుస్తుందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులందరికీ అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పలమనేరు డి.ఎస్.పి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

శ్రీసిటీ అకార్డ్ స్కూల్‌లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

- విద్యార్థులచే పరిసరాల శుభ్రత, ర్యాలీ

శ్రీసిటీ, జూలై 29, మనం న్యూస్: ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీసిటీ అకార్డ్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం సాయంత్రం పరిసరాల శుభ్రత, ర్యాలీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ బృందా మాట్లాడుతూ, భవిష్యత్తు తరాల కోసం మన భూగోళాన్ని రక్షించడం, దానిలోని వృక్షజాలం, జంతువులు, భూమి, నీరు, గాలి వంటి విభిన్న ప్రకృతి అంశాలను సంరక్షించడంపై అవగాహన కల్పించేందుకు ఏటా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని చెబుతూ, దాని ప్రాముఖ్యాన్ని వివరించారు. అంతరించిపోతున్న జీవ జాతులు మరియు పర్యావరణాన్ని పరిరక్షించే లక్ష్యంతో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకుందామని పిలుపునిస్తూ, ఈ మేరకు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల 9, 10 తరగతుల విద్యార్థులు స్వచ్ఛత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్లకార్డులు బ్యానర్లు పట్టుకుని, ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ శ్రీసిటీ రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. శ్రీసిటీ సెంట్రల్ ఎక్స్ప్రెస్ రహదారికి ఇరుప్రక్కల ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారాన్ని శుభ్రం చేశారు.ప్రకృతి పరిరక్షణ' అనే అంశంపై విద్యార్థి రోహిత శ్రీరామ్ చిత్రించిన పోస్టర్ అందరి మన్ననలు అందుకున్నాయి. ఉపాధ్యాయులు ఫిలిప్, రజీనా, రమేష్, కిరణ్మయి తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం

కుప్పం, జూలై 29, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటికి సంబంధించి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా, మెప్మా విభాగంలోని ఆర్ పి లకు అందచేయ బడిన మొక్కలను, నాటడానికి శనివారం 9 వ వార్డు లోని మోడల్ కాలనీలో దేవాలయం ప్రాంగణంలో వైస్ చైర్మెన్ వార్డు కౌన్సిలర్ ఖ్వాహఫీజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఇందులో కన్వీనర్లు, సంఘసభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని వైస్ చైర్మెన్ తెలియచేశారు.

మిస్ టీన్ గ్లోబల్ ఇండియా ఫైనల్‌కు సంజన

- వరద పావని సుబ్రహ్మణ్యం
- చెవిరెడ్డి పద్మజ అభినందనలు

చంద్రగిరి, జూలై 29, మనం న్యూస్ : జాతీయ స్థాయిలో జైపూర్ వేదికగా ఆధిపత్యం మోడల్, జంతు పరిరక్షణ, ఔత్సాహికరాలికు సర్వత్ర ప్రశంసలు. మిస్ టీన్ గ్లోబల్ ఇండియా సీజన్ 2 ఫైనల్ కు వరద సంజన ఎంపిక కావడం చంద్రగిరికి గర్వకారణంగా నిలుస్తుంది. శనివారం రా7 గంటలకు శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వరాలయం (పుట్టాలమ్మ గుడి) మిస్ టీన్ గ్లోబల్ ఇండియ ఫైనల్ కు ఎంపికైన సంజన అభినందన సభకు స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన సతీమణి ముఖ్య అతిథిగా పాల్గొని సంజన తల్లిదండ్రులు పావని సుబ్రహ్మణ్యం కు అభినందనలు తెలిపారు. స్థానిక కొత్తపేట భారతి నగర్ చెందిన కీర్తిశేషులు అళ్లత్తూరు మోహన్ మాజీ ఎంపీటీసీ, మనవరాలు సంజన, బెంగళూరులో ఆర్వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కాలేజీ లో కంప్యూటర్ సైన్స్ మొదటి సంవత్సరం అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మేలో జైపూర్ వేదిక నిర్వహించిన మిస్ టీన్ గ్లోబల్ ఇండియా పోటీలలో సత్తా చాటిన సంజన నాటి నుండి అంతర్జాతీయ గ్లోబల్ స్థాయిలో పోటీలకు సంసిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో జైపూర్ కు చెందిన స్టార్ ఎంటర్ టైన్మెంట్ సంస్థ జాతీయస్థాయి మిస్ టీన్ గ్లోబల్ ఇండియా సీజన్ 02 పోటీలకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఆన్ లైన్ ద్వారా 1000 మంది నుండి దరఖాస్తులు స్వీకరించిన స్టార్ ఎంటర్ టైన్మెంట్ మొదటి విడతలో 200 మంది, రెండో విడతలో 67 మందిలో సంజన ప్రకటించారు. తల్లిదండ్రులు పావని సమాచారం మేరకు వచ్చే ఏడాది 2024 జూలైలో సౌత్ ఆఫ్రికా వేదిక నిర్వహిస్తున్న పోటీలలో మరోసారి చాటేందుకు సంజన ముందడుగులు వేస్తున్నారు. చంద్రగిరి నుండి అంతర్జాతీయ పోటీలకు వెళ్లడం తన దైన శైలి ప్రతిభ పాటవాలు కనబరచడం, చంద్రగిరి కీర్తి కిరీటంలో సంజన మరోసారి ట్రోఫీని సాధిస్తుందని చంద్రగిరి ప్రజలు సర్వత్ర వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, మస్తాన్, చేగు ప్రశాంత్ గుప్తా, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచు కుటుంబానికి కృతజ్ఞతాభివందనాలు

- ఏపీ ఎస్‌టిఏ సభ్యులు ఎం సునీల్ చక్రవర్తి

తిరుపతి ప్రెస్ క్లబ్, జూలై 29, మనం న్యూస్ : ఎం బియు అధినేత మంచు మోహన్ బాబు కుటుంబానికి మనోజ్ బాబుకు, విష్ణుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డికి అదనపు మేయర్ అభినయ రెడ్డి లకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులుగా ఎం సునీల్ చక్రవర్తి నీ సభ్యులుగా నియమించినందుకుగాను వైసీపీ నాయకులకు మంచు కుటుంబానికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు . స్థానిక ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కారుకులైన మోహన్ బాబు యూనివర్సిటీ విద్యానికేతన్ సంస్థల అధినేత మంచు మోహన్ బాబు కు మంచి కుటుంబ సభ్యులందరికీ వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల కువచ్చే భక్తుల మనోధైర్యాన్ని పెంపొందించేందుకు గాను తమ వంతు బాధ్యతగా తిరుమలకు వెళ్లే బస్సు డ్రైవర్లు అందరికీ కంటి పరీక్షలు చేయించి అర్హులైన అందరికి తిరుమల బస్సులు డ్రైవర్లుగా పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పదో వార్డు కార్పొరేటర్ వెంకటేష్ రాయల్ వైసీపీ నాయకులు అనీష్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ప్యానెల్ పరిశ్రమచే ఉచితంగా మొక్కలు పంపిణీ

తొట్టంబేడు, జూలై 29, మనం న్యూస్:మండలం రౌతు సూరమాల సమీపంలో గల గ్రీన్ ప్యానెల్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచితంగా జామాయిల్, తైలం మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకలు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం కొంతమంది రైతులకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. బీడు, బంజరు, ఇసుక, ఎడ్రేలల్లో సునాయాసంగా పెరిగే క్లోనింగ్ పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసిన మొక్కలను రైతులకు అందిస్తున్నట్లు వారు తెలిపారు. పరిశ్రమకు 5కి.మీ. పరిధిలో గల రైతులకు ఉచితంగా. వంద కి.మీ. పరిధిలో గల రైతులకు రాయితీపై మొక్కలు అందచేస్తామన్నారు. రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 9100888676 లేదా 8700493301 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లు సీజ్, ముగ్గురు అరెస్ట్

- 2 లీటర్ల సారాయి స్వాధీనం, కేసు నమోదు

పీలేరు, జూలై 29, మనం న్యూస్: పీలేరు సెబ్ సీ ఐ గురు ప్రసాద్ కథనం మేరకురాబడిన సమాచారం పీలేరు మండలము పీలేరు నుండి కడపకు పోవు బస్ రోడ్లో గల పొంతల చెరువు క్రాస్ వద్ద దాడులు చేయ గా కలికిరి మండలం పల్లవోలు గ్రామమునకు చెందిన మూడు ట్రాక్టర్లు ఎలాంటి బిల్లులు, పెర్మిషన్ లు లేకుండా అక్రమముగా ఇసుకను కలికిరి మండలంచీకటిపల్లి నుండి పీలేరు కు తరలిస్తూ ఉండగా సుమారు 12 టన్నుల ఇసుక తో సహా మూడు ట్రాక్టరులు సీజ్ చేసి ముగ్గురిని అరెస్ట్ చేసి ఒక్కో ట్రాక్టర్ కు పది వేల రూపాయలు చొప్పున 30 వేల రూపాయలు ఫైన్ విధించడం జరిగింది. తదుపరి పీలేరు మండలం పీలేరు నుండి మదనపల్లి కి పోవు బస్ దారిలో గల జంగంపల్లి గ్రామములో దాడులు చేయగా. భాగ్యమ్మ, భర్త వీరభద్రయ్య ఊరు జంగపల్లి గ్రామ ము వేపులబ యలు, పీలేరు మండలం అను ఆమె రెండు లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని గురు ప్రసాద్ తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ లక్ష్మినరసయ్య, సిబ్బంది యోగానంద లు, సుధాకర్, బాలకృష్ణ, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లె క్రైమ్, జూలై 29, మనం న్యూస్ : కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన ఓ మహిళ పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లెకు చెందిన రెడ్డమ్మ(50) కూలి పనులు చేస్తుండేది. ఈనేపథ్యంలో కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన ఈమె శనివారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన స్థానికులు బాధితురాలిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స అందించారు.

2024 నందికొట్కూరు టీడీపీ అభ్యర్థిగా గిత్తా జయసూర్య ?

- ఎమ్మెల్సీ ఫలితాలతో నియోజకవర్గంలో ఊపందుకున్న పసుపు జెండా
- మాండ్ర, గౌరు ఆశీస్సులతో ఎట్టకేలకు జయసూర్యకు టిక్కెట్ ఇప్పించే అవకాశం
- ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి వైకాపాను ఎండగట్టేందుకు సిద్ధమన్న జయసూర్య.
- ఆగస్టు 1 న చంద్రబాబు నందికొట్కూరు లో బహిరంగ సభ
- బహిరంగ సభలో చంద్రబాబు జయసూర్యను అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం
- రాష్ట్రానికి ఇదేం కర్మ, మా భవిష్యత్‌కు గ్యారెంటీ విస్తృతం చేస్తున్న జయసూర్య
- 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపే ధ్యేయంగా పని చేస్తున్న గిత్త జయసూర్య

నందికొట్కూరు ప్రతినిధి,జులై 29, (మనం న్యూస్): నందికొట్కూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా గిత్త జయసూర్యకు ఆగస్టు 1 న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా నందికొట్కూరు పట్టణంలో భారీ బహిరంగ సభలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు నందికొట్కూరు నియోజక వర్గంలో విస్తృత ప్రచారం జరుగుతుంది. అంతే కాకుండా నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డిలు కూడా జయసూర్యకు టిక్కెట్ ఇవ్వాలని ఇప్పటికే అధినేత వద్ద పేరును కూడా పెట్టినట్లు సమాచారం. నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సి నియోజకవర్గం అయిన నందికొట్కూరులో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నందికొట్కూరు నియోజకవర్గంలో 1994 నుండి 2004 వరకు తెలుగుదేశం పార్టీకి 10 ఏళ్ళు తిరుగులేని పార్టీగా నియోజకవర్గంలో పసుపు జెండా రెపరేపలాడింది. 2004, 2009లో సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అపజయం ఎదురైంది. ఆ తరువాత రాష్ట్ర విభజన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నంది కొట్కూరు నియోజ కవర్గంలో భూ స్థాపితం చేశారు. అయితే 2014, 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అపజయం ఎదురైంది. ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిస్థితుల వల్ల గతంలో జరిగిన స్థానిక సంస్థలు ఎమ్మెల్యే కోటా, పట్టభద్రుల ఎమ్మెల్సీ, కోటాల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందటంతో తెలుగు తమ్ముళ్లు జోష్‌లో ఉన్నారు. నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నంద్యాల జిల్లా మాజీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి నాయకత్వంలో గత నెలలో జరిగిన నారా లోకేష్ పాదయాత్ర కూడా నియోజకవర్గంలో విజయవంతం అవడంతో పార్టీ కార్యకర్తలు మరింత ఉత్సాహంగా వున్నారు. దీనివల్ల తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజకవర్గంలో రోజు రోజుకు బలపడుతుంది. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఎక్కడ కూడా గెలిచిన దాఖలాలు లేవు. అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను చూసి, వైకాపా పార్టీలో ఉన్న నాయకత్వ లోపం, వర్గ విభేదాల కారణంగా నియోజకవర్గ ప్రజలు వైకాపా పార్టీపై రోజు రోజుకు అసమ్మతి పెరుగుతుంది. అయితే తెలుగుదేశం పార్టీకి గత నాలుగేళ్ళుగా నియోజక వర్గ సమన్వయకర్త పదవి ఖాళీగానే ఉండేది. కానీ గత నెలలో నందికొట్కూరు నియోజకవర్గ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి ఆధ్వ ర్యంలో గిత్త జయసూర్య ను నియమిం చారు. నందికొట్కూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఓటర్లు పార్టీ బలంగా ఉన్నప్పటికి ఒక ఎస్సీ నియోజక వర్గంలో సమన్వయకర్త నియామకం లేకపోవడం వల్ల కార్యకర్తలు ఎటువైపు అడుగులు వేయాలో అనే అయోమయంలో ఉండేవారు. అయితే నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ ఇంచార్జ్, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి లు ఎట్టకేలకు తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు అభ్యర్థిగా గిత్త జయసూర్యను నియమించారు. ఆయనను అభ్యర్థిగా ప్రకటి స్తామని చెప్పడం, మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు వద్ద జయసూర్య పేరును ప్రతిపాదించినట్లు నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు. జయ సూర్య పేరును నారాచంద్రబాబు నాయుడు ఆగస్ట్ 1న నందికొట్కూరులో జరుగనున్న బహిరంగ సభలో ప్రకటించనున్నట్లు సమాచారం.

నందికొట్కూరు నియోజకవర్గంలో 6 మండలాలు 245 పోలింగ్ బూతులు, 1,97, 451 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 97827, మహిళలు 99614 మంది ,ఇతరులు 10 మంది ఓటర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 14 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో రెండు సార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గెలుపొందారు. ఆయన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అప్పట్లో బలంగా ఉండేది. 1994 నుండి 2004 వరకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే గా పని చేయగా 2004 లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన గౌరు చరిత రెడ్డి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పై గెలుపొందారు. ఆ తరువాత నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో కాంగ్రెస్ పార్టీ తరపున అప్పటి దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 2009లో లబ్బి వెంకట స్వామికి టిక్కెట్ కేటాయించగా ఆయన గెలుపొందారు. ఆ తరువాత 2014 ఎన్నికల్లో ఎక్కలదేవి ఐజయ్యను వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో టీడీపీ పార్టీ అభ్యర్థి బండి జయరాజ్ పై వైకాపా అభ్యర్థిగా తొగురు ఆర్థర్ గెలుపొందారు. గత 10 ఏళ్లుగా వై కాపా పార్టీ తిరుగులేని పార్టీగా నియోజకవర్గంలో స్థానం ఏర్పాటు చేసుకుంది. అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గత నాలుగేళ్ళుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్పటికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతుందని తెదేపా నేతలు వాదన. అంతే కాకుండా ఈ మధ్య కాలంలో జరిగిన స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో, ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. అనంతరం మాజీ మంత్రి నారా లోకేష్ నందికొట్కూరులో పాద యాత్రతో కార్యకర్తలో మరింత జోష్ పెరిగింది. దీని వల్ల తెలుగుదేశం పార్టీకి మళ్ళీ పాతరోజులు వస్తున్నా యని పార్టీ పై రాష్ట్రంలోని పట్టభద్రులు, వైకాపా పార్టీ నేతలు కూడా తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని నందికొట్కూరు నియోజక వర్గంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజకీయ పరిస్థితులు చుస్తే సార్వత్రిక ఎన్నికలు ఏ క్షణమైనా రావచ్చని అధికార , ప్రతిపక్ష పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే గౌరు, మాండ్ర శివానంద రెడ్డిలు ఎట్టకేలకు టిక్కెట్ గిత్త జయసూర్య పేరు మద్దతు ఇవ్వడం, ఆయననే అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉందని నియోజకవర్గంలో ఉన్న తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు అందరూ సంబరాలు జరుపుకుంటు న్నారు. జయసూర్య ఇప్పటికే పార్టీలో ఎస్సి సెల్ రాష్ట్ర నాయకునిగా వున్నారు. అంతే కాకుండా పార్టీ కార్యక్రమాలు అయిన మనరాష్ట్రానికి ఇదేం కర్మ, భవిష్యత్ కు గ్యారెంటీ బాబు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నారు. అంతే కాకుండా నియోజక వర్గంలో వైకాపా పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతి రేఖ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకు వ్యూహాన్ని రచిస్తున్నారు జయ సూర్య... ఆగస్టు1న నారా చంద్రబాబు నాయుడు నంది కొట్కూరు నియోజకవర్గ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకట రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదు

- ముంపు ప్రాంతాల్లో రేవంత్ రెడ్డితో పర్యటించిన ఎల్బీనగర్ ఇంచార్జ్, మల్‌రెడ్డి రామ్ రెడ్డి

ఎల్బీనగర్, జూలై 29, (మనం న్యూస్): మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటించిన స్థానిక ఎంపీ, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాగోల్, హస్తినాపురం, డివిజన్లో ముంపు ప్రాంతాలను సందర్శించి, స్థానిక ప్రజలను కాలనీ వాసులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులను పిలిపించి ముంపు ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయ డం సరికాదన్నారు. వర్షాల నేపథ్యంలో విపత్కర పరిస్థితిలో ఇప్పటి వరకు ఒక్క అధికారుల సమావేశం నిర్వహించకుండా,పార్టీ ఫిరా యింపు సమావేశాలు కండువా కప్పుకునే సమావేశాలు నిర్వ హించడం సిగ్గు చేటు అన్నారు. ఒక మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ వరద ముంపు ప్రాంతాలను సందర్శించకుండా, వరద బాధితులకు అండగా ఉంటూ వరద సహాయం అందించకుండా, తన పుట్టినరోజు పేరిట విలాసవంతమైన జీవితం గడపడం సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, 2018 లో ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వంతో కొట్లాడి ఎల్బీనగర్ నియోజక వర్గాన్ని చేస్తాడు అని గెలిపిస్తే ప్రతిపక్షంలో ఉంటే అభివృద్ధి చేయలే నని అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్న అని చెప్పి, సొంత స్వలాభం కోసం రియల్ అభివృద్ధి కోసమే పార్టీ మారారు అని అన్నారు. అదేవిధంగా మూసి నది డెవలప్మెంట్ చైర్మన్‌గా ఉండి,మూసి నదిని పట్టించు కోకుండా అక్రమ సొమ్ముని మూట కట్టుకొని,ఎల్బీనగర్ నియోజక వర్గం ప్రజలను మూసీ నదిలో నట్టేట ముంచిన ఘనత సుధీర్ రెడ్డిది అని అన్నారు. ప్రజలను మభ్యపెడుతూ నీతి మాటలు మాట్లాడుతూ అభివృద్ధి కోసమే పార్టీ మారినా అనే నీతి మాటలు పలికే దద్దమ్మ సుధీర్ రెడ్డి, ఇకపై అభివృద్ధి అనే మాట మాట్లాడే అర్హత సుధీర్ రెడ్డికి లేదు అన్నారు. అదేవిధంగా ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గ జిహెచ్ఎంసి పరిధిలో ప్రతి అభివృద్ధి పనులలో, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అవినీతి, కమిషన్లకు పాల్పడుతూ ప్రతి అభివృద్ధి పనిలో నిర్లక్ష్యం చేస్తున్నారు అని సుధీర్ రెడ్డిపై మండిపడ్డారు. మూసినది డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉండి మూసినది ముంపు బాధి తులను కూడా పరామర్శించకుండా, ముసినది సొమ్మును మూట కట్టుకొని, ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడానికి సిగ్గుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఇంచార్జ్ మల్ రెడ్డి రామిరెడ్డి, జెక్కిడి ప్రభాకర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిండి శశిధర్ రెడ్డి,పనాల జైపాల్ రెడ్డి ఐఎన్‌టియుసి అధ్యక్షులు మిద్దెల జితేందర్, జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, పలు డివిజన్‌ల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

దాడులను నిరసిస్తూ శాంతి ర్యాలీ

బాలసముద్రం, జూలై 29, మనం న్యూస్ : త్రినగర క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక, త్రినగర క్రైస్తవ సహవాసం, కాథలిక్ సంఘములు, వరంగల్ క్రిస్టియన్ సొసైటీ, టీబీవైఎఫ్, ఎబెనిజర్ పాస్టర్స్ ఫెలోషిప్, ఇతర పాస్టర్స్, క్రైస్తవుల ఫెలోషిప్ ఆధ్వర్యంలో దేశంలో క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా తేదీ 31-07-2023 సోమవారం క్రైస్తవుల నిరసనగా శాంతి ర్యాలీకి పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమానికి క్రైస్తవులు ఏక కంఠంతో సంఘటితమై కదలి రావాలని కోరారు. వరంగల్ నుండి మన్న చర్చి, హాసన్‌పర్తి నుండి హనునకొండ, ఖాజిపేట నుండి హనుమకొండ మిషన్ హాస్పిటల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించనున్నారు. దేశంలో మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న క్రైస్తవులపై దాడులు, మహిళలపై అత్యాచారం చేసి, నగ్నంగా ప్రదర్శన నిర్వహించి, చిత్ర హింసలకు గురిచేసి చంపిన సంఘట దేశ చరిత్రలో మొదటి సారిగా జరగడం తలదించుకునేలా ఉంది. ఈ కార్యమంలో బిషప్ ఉడుముల బాల, జాన్ మార్కండేయ, రెవరెండ్ డా ఐజాక్, రెవరెండ్ జోసెఫ్ ప్రభాకర్, రెవరెండ్ ఎంఎస్ రాజు, ఇమ్మాన్యూల్, దీన్ దయాళ్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, దయాకర్, దానం, వినయ్, సురేందర్, క్రిస్టోఫర్, జీవన్ పాల్గొన్నారు.

మీడియాను విద్యాసంస్థల్లోకి అనుమతించకపోవడం సిగ్గుచేటు

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

మంచిర్యాల, జూలై 29 (మనం న్యూస్): ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియాను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోకి అనుమతించకూడదని సర్కులర్ జారీ చేయడం సిగ్గుచేటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు ఒక ప్రకటనలో విమర్శించారు. మీడియాను అనుమతించకపోవడానికి పాఠశాలలో అంతలా ఏం జరుగుతుందని ప్రశ్నించారు. ఇదివరకే ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ అరకొర సౌకర్యాలతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నా యని పేర్కొన్నారు. ఇప్పుడు మీడియాను పాఠశాలల్లోకి అనుమతించక పోతే వాళ్ల ఆగడాలు మితిమీరిపోయే ప్రమాదం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పాఠశాలల్లోకి మీడియాను అనుమతించకపోవడానికి కారణమేంటో ప్రభుత్వం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను హరించే ప్రభుత్వ యత్నాలను జర్నలిస్ట్ సంఘాలు చూస్తూ ఊరుకోవని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



- మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి
- చిన్నా రెడ్డిని సన్మానించిన పెద్దగూడెం ప్రజలు

వనపర్తి ప్రతినిధి, జూలై 29 (మనం న్యూస్) : మత సామరస్యానికి ప్రతీక మొహరం అని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పెద్దగూడెంలోని పీర్లను చిన్నా రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు చిన్నా రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం చిన్నా రెడ్డి మాట్లాడుతూ.. పీర్ల పండుగ హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా ఐక్యమత్యంతో కలిసి కట్టుగా ఘనంగా జరుపుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పీర్లను దర్శించుకొని జిల్లా ప్రజలు అందరూ సంతోషంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు కొండన్న, వెంకటయ్య, బాలరాజు, రాములు, కురుమూర్తి, రొయ్యల శివన్న, నవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, దిలీప్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, పెద్దగూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహితీ శిఖరం డాక్టర్ సినారె

వనపర్తి ప్రతినిధి, జూలై 29, (మనం న్యూస్): తెలుగు సాహిత్యాన్ని నిత్యం అర్చించిన సాహితీ శిఖరం డాక్టర్ సి. నారాయణ రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి పేర్కొన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో వనపర్తి రేడియంట్ హై స్కూల్‌లో డాక్టర్ సి.నా.రె 92వ. జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సి.నా.రె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలోని అన్నీ ప్రక్రియల్లో అద్భుతమైన రచనలు చేసిన కవి, సాహితీ వేత్త, సినీగేయ రచయిత డాక్టర్ సి. నారాయణ రెడ్డి అని కొనియాడారు. తెలుగులోనే గాక ఉర్దూ, సంస్కృతం, పారసీ భాషల్లో ఆయనకు చక్కని ప్రవేశం ఉందన్నారు. నూటకి పైగా గ్రంథాలను తెలుగులో వెలువరించిన ఆయన రచనలు ఇంగ్లీష్, కన్నడం, మలయాళం, ఫ్రెంచ్ మొదలగు భాషల్లోకి అనువాదం అయ్యాయని వివరించారు. కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. సి.నా.రె పలు విశ్వవిద్యాలయాలకు ఉప కులపతిగ, రాజ్యసభ సభ్యునిగా పని చేశారని గుర్తు చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ, జ్ఞానపీఠ, పద్మ భూషణ్ పురస్కారాలను అందుకున్న ఆయనకు అభిమానులున్నారని తెలిపారు. కార్యక్రమంలో సాహితీ వేత్తలు కె. నారాయణ రెడ్డి, జనజ్వాత, భైరోజు చంద్రశేఖర్, బి. శ్రీనివాసులు, డి. రాములు సత్తార్, బండారు శ్రీనివాస్, శ్యాం సుందర్, ఉప్పరి తిరుమలేష్, రాంరెడ్డి, గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మమత భౌతిక కాయానికి నివాళ్లు

వనపర్తి ప్రతినిధి, జులై 29 (మనం న్యూస్) : నాగోల్‌లోని రేవల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాడల నర్సింహ కోడలు మమత అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్యా రెడ్డి అక్కడికి చేరుకొని మమత పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. వారితోపాటు రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, సీనియర్ నాయకులు భాస్కర్ తదితరులు ఉన్నారు.

మొహర్రం ఉత్సవాలకు తూడి మేఘారెడ్డి రూ.50వేల విరాళం

వనపర్తి ప్రతినిధి, జూలై 29 (మనం న్యూస్): ఖిల్లాఘనపూర్ మండలం మహ్మదుస్సేన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న మొహరం ఉత్సవాలకు నియోజకవర్గ నేత, పెద్దమందడి ఎంపిపి తూడి మేఘారెడ్డి రూ. 50వేల విరాళంను మసీద్ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. మత సమరస్యానికి ప్రతీకలుగా జరుపుకునే పండుగలను అందరూ కలిసి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఘణపూర్ మాజీ జెడ్పిటిసి కె. రమేష్ గౌడ్, బలిజపల్లి సురేందర్, సోలిపూర్ ఖలీల్, టిఎంఆర్ యువసేన సభ్యులు శశివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మసీద్ కమిటీ సభ్యులు మేఘారెడ్డికి అభినందనలు తెలిపారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం, ఆసిఫాబాద్, జూలై 29, (మనం న్యూస్): జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎగువ ప్రాంతాలతో పాటు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్తులు ఏర్పడనున్నాయని, ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు అత్యవసర సేవలందించేందుకు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సహాయం కోసం 63046 86505 నంబరులో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రాణహిత నదితో పాటు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అధికార యంత్రాంగం ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతుందని, ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం

వనపర్తి ప్రతినిధి, జూలై 29, (మనం న్యూస్), : ముస్లిం సోదరులు జరుపుకునే మొహరం నాటి కాలంలో ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ సాగుతుందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్యాగాలకు గుర్తుగా రాష్ట్ర వ్యాప్తంగా హిందూ, ముస్లిం సోదరులు తరతరాలుగా మొహరం పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటారన్నారు. పీర్ల పండుగ పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహరం నిలిచిందన్నారు. హసన్, హుస్సేన్‌లను హిందువులు ఆశన్న, ఊశన్నలనే పేర్లతో పీరీలను ఎత్తుకొని పాటలు పాడుకుంటూ నిప్పుల గుండాలపై నడుస్తారని తెలిపారు. గంగా జమున తెహజీబ్‌కు ప్రతీకగా నిలిచి దేశానికి ఆదర్శంగా లౌకికవాద స్ఫూర్తిని మొహరం నింపుతుందన్నారు.

ముంపు బాధితులకు ప్రభుత్వం అండ

- నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, జూలై 29, (మనం బ్యూరో): మున్నేరు వరద ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం నగరంలోని మున్నేరు ముంపు ప్రాంతాలైన వేంకటేశ్వరనగర్, పద్మావతినగర్, బొక్కల గడ్డ, మోతీనగర్‌లోని వరద బాధితులకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో సమకూర్చిన నిత్యావసర సరుకులు, స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు అధ్వర్యంలో సమకూర్చిన 6 రకాల కూరగాయలను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. పువ్వాడ ఫౌండేషన్, మమత ఆసుపత్రి సంయుక్త అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును మంత్రి ప్రారంభించి, ఉచిత మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా మున్నేరు ఉధృతిని చూశామని, అయిన ఎక్కడ ఎలాంటి ప్రమాదం లేకుండా ప్రజలందరినీ కాపాడుకున్నామని అన్నారు. ఇంట్లో నష్ట పోయిన వస్తువుల నష్టాన్ని భర్తీ చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. మున్నేరుకు రూ.147 కోట్లతో ఆర్సిసి వాల్ నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళామని, త్వరలోనే వాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవి చంద్ర, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లేశ్వరి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

బూర్గంపహాడ్, జూలై 29, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో గల కిన్నెరసాని నది బ్రిడ్జి నుంచి గోదావరిలో కొట్టుకుపోయిన చెక్ డ్యామ్ ను సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు రెండు సంవత్సరాల క్రితం రూ.16 కోట్లతో నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ గోదావరి వరదల్లో కొట్టుకుపోవడానికి నాసిరకంగా నిర్మాణం చేయడమే కారణమన్నారు. చెక్ డ్యామ్ నిర్మాణం చేస్తున క్రమంలో ఇక్కడి ప్రజలు చాలాసార్లు అధికారుల వద్దకు వెళ్లి నాసిరకంగా నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ కారణంగా గోదావరి నదిలో చెక్ డ్యామ్ కొట్టుకుపోయి ప్రజాధనం వృధా అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక వాగులపై నిర్మించిన చెక్ డ్యామ్ లు వరదల్లో కొట్టుకుపోయాయన్నారు. 15 సంవత్సరాల కిందట నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ లను ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన క్రమంలో చూశానని, ఇంకా అవి అలాగే పటిష్టంగా, గట్టిగానే ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ పాలనల్లో వేలాది కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన చెక్ డ్యాముల వరదల్లో కొట్టుకుపోవడం వల్ల ఆ నిధులు నీళ్లలో పోసినట్టుగా అయిందన్నారు. బిఆర్ఎస్ నాయకుల కోసమో.., కార్యకర్తల లబ్ధి కోసమో ఈ చెక్ డ్యామ్ లను డిజైన్ చేసి ప్రభుత్వం అప్పగిస్తే నాసిరకంగా కట్టడం వల్ల రాష్ట్రంలో వందలాది చెక్ డ్యాములు నిర్మాణానికైన ప్రజల సంపద వేల కోట్ల రూపాయలు ఇలా నీళ్లలో పోసినట్టుగా అయ్యింద న్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని సమయాత్తం చేయకపోవడం వల్ల, వాళ్లను పాలన పరంగా వరద సహాయక చర్యల్లో పాల్గొనే విధంగా అప్రమత్తం చేయకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వరదల వల్ల ప్రాణనష్టం జరిగిన సంఘటనలు వెలుగు చూశాయని, ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వ యం త్రాంగాన్ని వాళ్ళ పని, వాళ్ళని చేసుకోనివ్వకుండా బిఆర్ఎస్ పార్టీకి పనికొచ్చేటువంటి యంత్రాంగంగా మార్చడం వల్ల ఇలాంటి విపత్కర పరిస్థితి వచ్చినప్పుడు అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందుతోందన్నారు. ఇప్పటికైనా మిగతా కార్యకలాపాలు బంద్ చేసి పాలన యంత్రాంగంపై సమీక్ష చేయాలని, వరద ప్రాంతాల్లో ముంపునకు గురవుతున్న ప్రజలకు కావలసిన సహాయక చర్యలు అందించడమే కాకుండా నివారణ కావలసిన ప్లానింగ్, ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలకు అధికారులను వెంటనే పంపించి నష్టం అంచనా వేయించి నష్టపోయిన ప్రజలకు తగు నష్టపరిహారం అందించాలని కోరారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీ మాలోత్ కవిత

- పలు వార్డులలో మొక్కల పంపిణీ

ఇల్లందు, జూలై 29, (మనం న్యూస్): ఇల్లందులో శనివారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత పర్యటించారు. మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మత్తడి పోస్తున్న ఇల్లందులపాడు చెరువు వద్ద గంగా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఇదే తరుణంలో స్టేషన్ బస్తిలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం ఇల్లందు మున్సిపాలిటీ 20వ వార్డులో వార్డు ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ కవిత, 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి మాట్లాడుతూ ఇల్లందు శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి.వి సహకారంతో ఇల్లందు మున్సిపాలిటీ 20వ వార్డులో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, స్థానిక కౌన్సిలర్ కటకం పద్మావతి. వీర్ల శీను, హరిప్రసాద్, తహర్ ఫాష, నవాజ్ ప్రకాష్, సుమన్ పద్మ, వీర్ల లక్ష్మి, చిర్రా లక్ష్మి, ప్రశాంత్, సురేష్, వరలక్ష్మి, బిఆర్ఎస్, పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

ఖమ్మం నుంచి ఆంధ్రాకు నీళ్లు తరలించేందుకు కుట్ర

- తెలంగాణకు సీఎం కేసీఆర్ ద్రోహం
- రోళ్లపాడు ప్రాజెక్టుపై వివక్ష తగదు
- 9 ఏండ్లుగా ఆదివాసీ జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడని ఎంఎల్ఏ
- రోళ్లపాడు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు అందించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీల నేతల డిమాండ్

ఇల్లందు, జూలై 29, (మనం న్యూస్): గోదావరి నీళ్లకోసం ఏర్పాటు చేయబడిన సీతారాం ప్రాజెక్ట్ నీళ్లను జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లా నుంచి ఆంధ్రా ప్రాంతానికి తరలించే కుట్రలు మాని జిల్లాలో ఏజెన్సీ మండలాలకు అందించాలని సిపిఐ ఎంఎల్ఎండి. రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య కోరారు. ఇల్లందు గోవింద్ సెంటర్ ఏరియాలోని పెన్షనర్ భవన్‌లో శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు యదనపల్లి సత్యం అధ్యక్షతన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐలయ్య మాట్లాడుతూ 16-2- 2016న రోల్లపాడు ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఇల్లందు నియోజకవర్గంలో అన్ని మండలాలకు సాగునీరు అందించాలని కోరారు. ఖమ్మం జిల్లా ద్వారా ఆంధ్ర ప్రాంతానికి దోచిపెడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వివిధ రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి చేశారు.

ఆదివాసి మండలాలకు ప్రజలకు అన్యాయం జరుగు తుంటే జిల్లాలోని ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు మౌనంగా ఉంటూ సీమాంధ్ర దోపిడీకి జై కొట్టడం సిగ్గుచేటని ఆయన నిందించారు. సీతా రాం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా జిల్లాలో 6,74,387 ఎకరాలు సాగు అవు తుందని నాడు సీఎం చెప్పారని వివరించారు. భద్రాద్రి జిల్లాకు కీలక రిజర్వాయర్ గా రోల్లపాడు ప్రాజెక్టు ఉందని, నాడు ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానానికి భిన్నంగా 9 ఏళ్లలో రోళ్లపాడు ప్రాజెక్టు పనులు ఇంచు మందము చేయకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ మండలాలను ఇల్లందు నియోజకవర్గ మండలాలను విస్మరించారని విమర్శించారు. తలాపున ఉన్న గోదావరి నీళ్లను ఏజెన్సీ మండలాలకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకు తద్వారా ఆంధ్ర రాష్ట్రానికి పంపించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా ఆదివాసీ ప్రజల యడల వ్యతిరేకత మోసం, కుట్ర ఆంధ్ర వలస పాలకులకు ఏజెంట్ గిరి చేస్తున్న విధానానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ మండలాలకు, ఇల్లందు నియోజకవర్గంలో అన్ని మండలాలకు గోదావరి నీళ్లను అందిం చేందుకు ఉద్దేశించబడిన రోల్లపాడు ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలని అన్ని మండలాలకు నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. నీళ్లదోపిడికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు నబి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు దేవరకొండశంకర్, ప్రజాపంథా జిల్లా నాయకులు ఆర్ఎస్సి బోస్, తెలుగుదేశం పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ ముద్రగడ వంశీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికృష్ణ,న్యూ డెమోక్రసీ నాయకులు జె.సీతారామయ్య, రైతు సంఘాలనాయకులు బంధం నాగయ్య, ఉక్లా, మోకాళ్ళ రమేష్, మహబూబ్‌లు ప్రసంగిస్తూ ఇల్లందు నియోజకవర్గంలో సీతారాం ప్రాజెక్టు తెచ్చేందుకు, బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఇల్లందును జిల్లాగా ఏర్పాటు చేసేందుకు కాంగ్రెసు నుండి అధికార టిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించిన ఎం.ఎల్.ఎ నష్టం జరుగుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. జిల్లాలో ఆదివాసీ, గిరిజన ఎమ్మెల్యే జిల్లా కు జరు గుతున్న నష్టాన్ని నోరు విప్పి ప్రజలకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాసుద్దీన్, పిఓ డబ్ల్యు రాష్ట్రనాయకు రాలు భయ్య శార,పివైఎల్ నాయకులు ఉమా, ఐఎఫ్ టియు నాయకులు కొండపల్లి శీను,ఎల్.రవి,నర్సింగ్, గణేష్,పీకే వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

1న అఖిలపక్ష సమావేశం

సీతారాం ప్రాజెక్టు నీళ్లను జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అందించాలని కోరుతూ ఉద్యమించేందుకు సన్నాహకంగా ఆగస్టు 1న అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను ఉద్యమాన్ని రూపకల్పన చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈవీఎం ఓటుహక్కు వినియోగంపై మొబైల్ వాహనాల ద్వారా అవగాహన

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 29, (మనం ప్రతినిధి): ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటుహక్కు వినియోగంపై ఓటరుకు అవగాహన కల్పించేందుకు మొబైల్ వాహనాలు ఏర్పాటు ద్వారా నమూనా ఓటింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం ఆర్డీఓ కార్యాలయంలో ఈవిఎం గోదామును తనిఖీ చేశారు. అనంతరం ఓటుహక్కు వినియోగంపై అవగాహనకు ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఐదు మొబైల్ వాహనాల ద్వారా నమూనా ఓటింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి ఓటరు ఈ వి ఎం ద్వారా ఓటుహక్కు వినియోగంపై అవగాహన పొందాలని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఈవిఎంలు (ఫస్ట్ లెవెల్ చెకింగ్) ప్రాథమిక తనిఖీ పూర్తి చేసినట్లు చెప్పారు. 24 ఈవిఎం యూనిట్స్ ద్వారా అన్ని మండలాలకు పంపుతున్నట్లు చెప్పారు. ఓటు హక్కు వినియోగం తదు పరి వివి ప్యాట్ స్లిప్పులు భద్రపరచాలని చెప్పారు. నియోజకవర్గ రిట ర్నింగ్ అధికారుల కార్యాలయాలతో పాటు, జిల్లాలోని అన్ని మండ లాలల్లో ఐదు మొబైల్ వాహనాలు ద్వారా ప్రచారం నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఆయా మండలాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో మొబైల్ వాహన సంచారపు షెడ్యూల్ ప్రకటిస్తామని వివరించారు. ఐడిఓసి ఇతర కార్యాలయాల్లో సైతం ఓటర్లకు అవగాహన నిమిత్తం ఈవీఎం యూనిట్స్ ప్రదర్శిస్తున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. ఎంతకు ముందు గోదాం సీల్, సి సి కెమెరాలు పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ రాంబాబు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మధుసూదన్ రాజు, తహసీల్దారులు శర్మ, నాగరాజు, కృష్ణ ప్రసాద్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సురేష్, బిజెపి నుండి లక్ష్మణ్ అగర్వాల్, సిపిఎం నుండి బాలాజీ, బిఎస్పీ నుండి ఎర్రా కామేష్, బిఆర్ఎస్ నుండి అన్వర్, ఐఎన్సీ నుండి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పువ్వాడ ఏరియల్ సర్వే

చర్ల, జూలై 29(మనం న్యూస్) ః మంత్రి పువ్వాడ ఏరియల్ సర్వే నిర్వహించారు. చర్లలోని పునరావాస కేంద్రానికి వెళ్లి బాధితులను కలిసి వారితో మాట్లాడారు. ఎగువన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో గోదావరి చుట్టుపక్కల పోటెత్తిన వరదల కారణంగా పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. తద్వారా గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరదల పోటెత్తిన నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. భద్రాచలం నుండి చర్ల వరకున్న గోదావరి పరివాహక ప్రాంతంలో ఈ సర్వే కొనసాగింది. చర్ల గ్రామంలో దిగి అక్కడ గోదావరి ప్రవాహాన్ని పరిశీలించి లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. అనంతరం ఎ.పల్లి లో గల పునరావాస కేంద్రంలో బాధితులను కలిసి వారితో మాట్లాడి, అక్కడ అందుతున్న సౌకర్యాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేలో భాగంగా గోదావరి పరివాహక ప్రాంతాలో జరుగుతున్న సహాయక కార్యక్రమాలను మంత్రి పువ్వాడ నేరుగా పర్యవేక్షించారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రమాదం లేదని, క్రమంగా తగ్గుముఖం పడుతున్నదని ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

అధికారుల తీరుపై బాధితుల ఆగ్రహం

- మధ్యాహ్నం 3 గంటలకు వరకు చేరుకోని భోజనాలు
- చంటి పిల్లలతో ఇబ్బంది పడ్డ తల్లులు
- ప్రధాన రహదారిపై ధర్నా
- చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి

భద్రాచలం, జూలై 29, (మనం న్యూస్): వారు ప్రకృతి కోపానికి నిరాశ్రయులైన వరద బాధితులు. రోజు కాయ, కష్టం చేసుకుని రెండు పూటలా కడుపునిండా భోజనం చేసే కుటుం బాలు. ప్రకృతి వరదల రూపంలో వాళ్ల ఇళ్ళను వరదలతో ఉంచేత్తితే. ఆదుకోవాల్సిన ప్రభుత్వం ,అధికారులు పునరావస కేంద్రాలకు తరలించి వారి యోగక్షేమాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని భద్రాచలం వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది జూలై లోనే గోదావరికి వరదలు సంభవించాయి. భద్రాచలం పట్టణం లోని అశోక్ నగర్ కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ, చప్పదిగు, సుభాష్ నగర్ కాలనీ వాసులను ఐదు కేంద్రాలలో పునరావాసం కల్పించారు. వీరికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం ప్రభుత్వం, అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లు మాటే గాని సమయానికి వరద బాధితులకి భోజనం అందటం లేదు. శనివారం నాడు పునరాస కేంద్రాలకు మధ్యా హ్నం మూడు గంటలైన భోజనం రాకపోవడంతో చిన్నపిల్లలు, బాలింతలు, వృద్ధులు ఆకలికి తట్టుకోలేక అధికారుల తీరుకు నిరసనగా ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. బాధి తులకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మంత్రి పర్యటన ఉందని, మంత్రి చుట్టూ తిరుగుతూ బాధితులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద బాధితులకు ఏర్పాటు చేసే భోజనాలు కూడా నాణ్యతగా లేవని అన్నం మెత్తబడటం, రసాలు, కూరలో కూడా ఉడికి ఉడకని కూరగాయ ముక్కలు తినటానికి ఇబ్బందిగా ఉంటుందని తమ ఆవేదనలు వెలిబుచ్చారు. అధికారులు ఇలాంటి భోజనం చేస్తారా అని బాధితులు ప్రశ్నించారు. వరద బాధితులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కిన్నెరసాని వాగు దాటుతూ వ్యక్తి గల్లంతు

ఆళ్లపల్లి, జూలై 29, (మనం న్యూస్): ప్రమాదవశాత్తు కిన్నెరసాని వాగు దాటుతూ వ్యక్తి నీట మునిగి గల్లంతైన సంఘటన శనివారం మండల పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంజజ మండల కేంద్రం లోని రాయపాడు పంచాయతీ ముత్తాపురం గ్రామానికి చెందిన చాట్ల బుచ్చయ్య (50) అనే వ్యక్తి కిన్నెరసాని వాగు దాటే క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యాడనీ తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రతీష్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. వ్యక్తి గల్లంతయిన సమాచారం తెలుసుకున్న ఆర్డీవో శిరీష, ఇల్లందు డి.ఎస్.పి రమణామూర్తి, టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, మండల కేంద్రానికి చేరుకొని సంఘటన స్థలంలో గాలింపు చర్యలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసి వాగులు ఒప్పంగి ప్రవహిస్తున్నాయని సరదా కోసం కానీ అత్యవసర పరిస్థితిలో గానీ చేపల వేటకు గాని వాగులు దాటే సాహసం ఎవరు చేయరాదని వారు సూచించారు. వ్యక్తి గల్లంతయినా కిన్నెరసాని వాగు పరిసరాలలో తహసీల్దార్ సాదియా సుల్తాన్, ఎంపీడీవో రామారావు, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, సర్పంచ్ ఉకే ఈశ్వరి, మండల పరిధిలోని కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, చేరుకొని గాలింపు చర్యలను పర్యవేక్షించారు. చాట్ల. బుచ్చయ్య వాగులో గల్లంతవ్వడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రెండో వన్డేకు వర్షం అంతరాయం..

సగం వికెట్లు కోల్పోయిన టీమిండియా

భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న కీలకమైన రెండో వన్డేకు వరుణుడు అంతరాయం కలిగించాడు. 24.1 ఓవర్ వద్ద చినుకులు మొదలయ్యాయి. దాంతో అంపైర్లు మ్యాచ్ నిలిపివేశారు. అప్పటికి టీమిండియా స్కోర్.. 113/5. విండీస్ తక్కువ అంచనా వేసిన భారత బ్యాటర్లు ఒక్కొక్కరుగా పెవిలియన్కు క్యూ కట్టారు. దాంతో, మన జట్టు ఆట మొదటి వన్డేలో విండీస్ను తలపించింది. తొలి వన్డేలో తేలిపోయిన విండీస్ ఆటగాళ్లు ఈ మ్యాచ్లో అద్భుత ఫీల్డింగ్తో ఆకట్టుకున్నారు. తొలిసారిగా విరాట్ కోహ్లీ, కెప్టెన్ రోహిత్ శర్మ లేకుండా బరిలోకి దిగిన భారత జట్టు మూల్యం చెల్లించుకుంది. శుభారంభం దక్కినా ఉపయోగించుకోలేకపోయింది. ఓపెనర్ ఇషాన్ కిషన్(55) రెండో హాఫ్ సెంచరీతో రాణించాడు. అయితే.. శుభ్మన్ గిల్(34), ఇషాన్ జోడీని గుడకేశ్ మోతీ విడదీశాడు. అక్కడితో వికెట్ల పతనం మొదలైంది. విండీస్ బౌలర్ల ధాటికి సంజూ శాంసన్ (9), అక్షర్ పటేల్(1), హార్దిక్ పాండ్యా(7) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. శాంసన్ ఔట్ కాగానే సూర్యకుమార్ యాదవ్ క్రీజులోకి వచ్చాడు. కానీ, అప్పటికే వాన మొదలవ్వడంతో ఇరుజట్లు డ్రెస్సింగ్ రూమ్కు వెళ్లాయి.

సిక్సులు బాదకుంటేనేం..

కోహ్లీ ఆట కనులవిందుగా అనిపిస్తుంది : విండీస్ దిగ్గజం

భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే ఈ ఛేజ్ మాస్టర్ ఎన్నో రికార్డులు బద్ధలు కొట్టాడు. తన అద్వితీయ ప్రతిభతో మాజీలచే ప్రశంలందుకున్నాడు. తాజాగా కోహ్లీని వెస్టిండీస్ లెజెండరీ క్రికెటర్ కర్టీ అంబ్రోస్ ఆకాశానికెత్తేశాడు. విరాట్ ఆడుతుంటే కనుల విందుగా అనిపిస్తుందని అన్నాడు. అంతేకాదు అతను అందరిలా సిక్సులు బాదకున్నా, దూకుడుగా ఆడకున్నా వేగంగా పరుగులు చేస్తాడని తెలిపాడు.

'కోహ్లీ అందరిలా సిక్సులు కొట్టే క్రికెటర్ కాదు. అలాగని అతను బంతిని స్టాండ్స్ దాటించలేడని కాదు. కానీ.. సిక్సులు బాదేవాళ్లకంటే వేగంగా పరుగులు సాధిస్తాడు. అదే అతడి ప్రత్యేకత' అని అంబ్రోస్ వెల్లడించాడు. ఒకప్పుడు విండీస్ మేటి బౌలర్లలో ఒకడైన అంబ్రోస్ 2000 సంవత్సరంలో ఆటకు వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం కామెంటేటర్గా కొనసాగుతున్నాడు.

రికార్డుకు సెంచరీ దూరంలో..

భారత గొప్ప ఆటగాళ్లలో ఒకడైన కోహ్లీ ఈమధ్యే 76వ అంతర్జాతీయ సెంచరీ బాదాడు. రెండేళ్ల క్రితం ఫామ్ కోల్పోయిన ఇప్పుడు వరుస శతకాలతో చెలరేగుతున్నాడు. నిరుడు ఆసియా కప్తో మొదలు.. వన్డేలు, టెస్టుల్లోనూ సెంచరీతో రాణించి విమర్శకుల నోళ్లు మూయించాడు.

నాలో ఇంకా చాలా ఆట ఉంది..

జట్టును వీడనంటున్న వెటరన్ పేసర్

ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ ఇప్పుడప్పుడే.. కెరీర్కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని వెల్లడించాడు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఇంగ్లండ్కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సీనియర్ పేసర్.. సొంత గడ్డపై ఆస్ట్రేలియాతో జరుగుతున్న యాషెస్ సిరీస్లో పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న విషయం తెలిసిందే. ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్లో కేవలం ఒక్క వికెటే తీసిన అండర్సన్.. గత నాలుగు మ్యాచుల్లోనూ నాలుగే వికెట్లు పడగొట్టాడు.

దీంతో యాషెస్ సిరీస్ తర్వాత జిమ్మీ.. అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకుంటాడనే ప్రచారం ఊపందుకుంది. అయితే.. అండర్సన్ మాత్రం తనలో ఇంకా చాలా క్రికెట్ మిగిలే ఉందని.. ఇప్పుడప్పుడే తప్పుకునే ఆలోచన చేయడం లేదని వ్యాఖ్యానించాడు.

ఎంతో ఫిట్గా ఉన్నా

'నా బౌలింగ్లో ఎలాంటి సమస్య లేదు. చాలా నియంత్రణతో బౌలింగ్ చేస్తున్నా. గత మూడు, నాలుగేండ్ల నా ప్రదర్శన గమనిస్తే ఇది స్పష్టమవుతుంది. శారీరకంగా, మానసికంగా ఫిట్గా ఉన్నా. రోజు రోజుకు బౌలింగ్ నైపుణ్యాలను మరింత మెరుగు పర్చుకుంటున్నా. నాలో ఇంకా చాలా ఆట మిగిలే ఉంది. జాతీయ జట్టు కోసం ఏం చేసేందుకైనా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా' అని అండర్సన్ పేర్కొన్నాడు. అండర్సన్ ప్రస్తుత వయసు 40 ఏళ్లు. త్వరలోనే 41వ పుట్టినరోజు చేసుకోబోతున్నాడు. పెద్ద వయసులోనూ యువకులతో పోటీ పడి బౌలింగ్ చేస్తూ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇంగ్లండ్ తరఫున అండర్సన్ 182 టెస్టులాడి 689 వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు ప్రపంచలో అత్యధిక వికెట్లు పడగొట్టిన పేసర్గా చరిత్రకెక్కాడు. ఇక 194 వన్డేల్లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జిమ్మీ 269 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్కు ఎప్పుడో దూరమైన అండర్సన్ ప్రస్తుతం టెస్టుల్లో మాత్రమే కొనసాగుతున్నాడు.

విండీస్‌తో రెండో టెస్టుకు వాళ్లిద్దరికి రెస్ట్..

వీళ్లిద్దరికీ చాన్స్..!

వన్డే క్రికెట్ చరిత్రలో తొలిసారి ప్రపంచకప్నకు అర్హత సాధించలేకపోయిన వెస్టిండీస్తో వన్డే సిరీస్ కు ప్రధాన ఆటగాళ్లను ఎంపిక చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతుండటంతో.. బీసీసీఐ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మూడు మ్యాచ్ల సిరీస్లో భాగంగా గురువారం జరిగిన తొలి వన్డేలో కనీస ప్రతిఘటన చూపలేక పోయిన కరీబియన్లు.. మరీ గల్లీ టీమ్ తరహాలో 114 పరుగులకే ఆలౌటయ్యారు. దీంతో ఛేదనలో ప్రయోగాలకు దిగిన టీమ్ఇండియా 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరింది. అయితే ఆ మ్యాచ్లో కోహ్లీ బ్యాటింగ్కు దిగకపోగా.. రోహిత్ ఆఖర్లో క్రీజులో అడుగుపెట్టాడు. నానాటికి తీసికట్టులా మారుతున్న వెస్టిండీస్ జట్టు ప్రదర్శనకు పోటీనిచ్చేందుకు ప్రధాన ఆటగాళ్ల అవసరం లేదని ఇప్పటికే సునీల్ గవాస్కర్ సెలెక్షన్ కమిటీపై ఆగ్రహం వ్యక్తం చేయగా.. వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో యువ ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు ఇవ్వాల్సిం దేనని మాజీ క్రికెటర్ అభిప్రాయపడుతున్నారు. ఫలితంగా.. విండీస్తో రెండో వన్డేకు రోహిత్, కోహ్లీకి విశ్రాంతి నిచ్చారు. హిట్మ్యాన్ గైర్హాజరీలో.. హార్దిక్ పాండ్యా జట్టుకు సారథ్యం వహిస్తుండగా.. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్కు టీమ్లో చోటు దక్కింది. చాన్నాళ్లుగా ఈ అవకాశం కోసం నిరీక్షి స్తున్న సంజూ ఎలా వినియోగించుకుంటాడో చూడాలి. పిచ్ స్పిన్కు అనుకూ లించనున్న నేపథ్యంలో అదనపు స్పిన్నర్గా అక్షర్ పటేల్కు చోటు దక్కింది. ఈ ఏడాది స్వదేశంలో వన్డే ప్రపంచకప్ జరుగనుండగా.. దాని కోసం బీసీసీఐ యువ ఆటగాళ్లను పరీక్షించాలని భావిస్తున్నది. ఈ మ్యాచ్లో పూర్తిగా యువ ఆటగాళ్ల మీద బాధ్యత వేసింది. 'రోగి కోరుకున్నదే.. వైద్యుడు సూచించి నట్లు'.. టాస్ గెలిచిన వెస్టిండీస్.. భారత జట్టును బ్యాటింగ్కు ఆహ్వానిం చింది. మరి యంగ్ గన్స్ ఏమాత్రం స్కోరు చేస్తారో చూడాలి!

మనం సినిమా
manamcinema

అనుష్క కమ్‌బ్యాక్ చిత్రం వాయిదా.!

మన టాలీవుడ్ లేడీ సూపర్ స్టార్ హీరోయిన్ అనుష్క చాలా కాలం గ్యాప్ తర్వాత హీరోయిన్గా చేసిన లేటెస్ట్ చిత్రమే మిస్ శెట్టి మిస్టర్ పాలిశెట్టి. మరి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పాలిశెట్టి హీరోయిన్గా దర్శకుడు మహేష్ తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ చిత్రం ఇది. మరి ఇప్పటికే వచ్చిన అన్ని ప్రమోషనల్ కంటెంట్కి ప్రామిసింగ్ రెస్పాన్స్ రాగా ఈ చిత్రం రిలీజ్ కోసం అయితే ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తూ వచ్చారు. అయితే రిలీజ్ని మేకర్స్ బహుశా వాయిదా వేయివచ్చని లీసెంట్గా ఓ బజ్ రాగా దీనిపై అయితే నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ వారు క్లారిటీ ఇచ్చారు. ఇంకా సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు బ్యాలన్స్ ఉన్నందున ఆల్రెడీ అనౌన్స్ చేసిన ఆగస్ట్ 4న అయితే సినిమా రిలీజ్ చేయడం లేదు అని కన్ఫర్మ్ చేశారు. ఇక అలాగే ఈ చిత్రం కొత్త డేట్ని కూడా అతి త్వరలోనే అనౌన్స్ చేస్తామని తెలిపారు.

కావ్యను అలా చూడలేక ఛానల్ మార్చేసేవాడిని..

సన్ రైజర్స్ టీంపై రజనీ కామెంట్స్

చెన్నైలో జైలర్ ప్రీ రిలీజ్ వేడుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో అనురుధ్ స్పెషల్ పర్ఫార్మెన్స్ ఒకెత్తయితే.. తలైవా స్పీచ్ మరో ఎత్తు. రజనీ స్పీచ్కు పడి పడి నవ్వని వారు లేరు. నవ్వించే విషయాలతో పాటు రజనీ మంచి మాటలు కూడా స్పీచ్లో భోదించాడు. ఇక ముఖ్యంగా సన్ రైజర్స్ ఓనర్ కావ్య మారణ్ గురించి మాట్లాడి అందరిలో చిరునవ్వులు చిందించాడు. కావ్యాను టీవిలో అలా చూడలేక ఛానల్ మార్చేసే వాడినని సరదాగా మాట్లాడాడు. సన్ పిక్చర్స్ అధినేత, సన్ రైజర్స్ ఫౌండర్ కళానిధి మారణ్ జైలర్ సినిమాకు నిర్మాత. కాగా ఈ వేడుకలో కళానిధిని ఉద్దేశిస్తూ.. సన్ రైజర్స్ జట్టు మ్యాచ్ ఓడిపోయినప్పుడు కావ్య మారన్ పడే బాధను చూడలేక పోతున్నాను. స్టేడియం లో కావ్య నిరాశగా ఉండటం చూసి.. చాలాసార్లు చూడలేక ఛానల్ కూడా మార్చేసే వాడిని. ఈ సారి ఆక్షన్లో మంచి ప్లేయర్లను తీసుకోవాలి. టీమ్లో మంచి ప్లేయర్ ఉండాలి. ఆడుతున్న ప్రతి మ్యాచ్ గెలవాలనే కసి ఉన్న క్రికెటర్లకు జట్టులో చోటు కల్పించాలి అంటూ చెప్పుకొచ్చాడు.

ఇక తమిళంలో హాట్ టాపిక్గా మారిన ఫెఫ్సీ రూల్స్ గురించి ఇన్డైరెక్ట్గా కౌంటర్ కూడా ఇచ్చాడు. బీస్ట్ రిజల్ట్ చూసి చాలా మంది డిస్ట్రిబ్యూటర్లు నెల్సన్తో సినిమాను చేయొద్దని చెప్పినట్లు రజనీ వెల్లడించారు. కానీ తనకు, ప్రొడ్యూసర్కు నెల్సన్పై పూర్తి నమ్మకముందని.. సినిమా మంచి విజయం సాధిస్తుందని చెప్పాడు. కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో మోహన్ లాల్, జాకీ ష్రాఫ్, రమ్యకృష్ణ, తమన్నా, సునీల్, ప్రియాంక అరుళ్మోహన్ వంటి స్టార్ కాస్ట్ ఉంది. తమన్నా హీరోయిన్గా నటించిన ఈ సినిమా ఆగస్టు 10న పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కాబోతుంది.

వంద అడుగుల మెగాస్టార్ భారీ కటౌట్..

పీక్స్ లెవల్లో భోళా ప్రమోషన్స్

విడుదలకింకా రెండు వారాలు కూడా లేని భోళా శంకర్ ప్రమోషన్లతో ప్రేక్షకుల్లో వీర లెవల్లో హైప్ క్రియేట్ చేస్తుంది. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్లు మెగా అభిమానుల్లో మంచి జోష్ను నింపాయి. ఓ వైపు మోహర్ రమేష్ వెనుకున్న ఫ్లాపుల మూట కనిపిస్తున్నా.. మరో వైపు బాస్ సినిమా, అందులోనూ చిరు వీరాభిమాని కాబట్టి సినిమాలో స్టఫ్ మాములుగా ఉండదని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. బిజినెస్ లెక్కలు సైతం సాలిడ్ రేంజ్లో జరుగుతున్నాయని ఇన్సైడ్ టాక్. ఇక ఇదిలా ఉంటే రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో మేకర్స్ పీక్స్ లెవల్లో ప్రమోషన్లు చేస్తున్నారు. తాజాగా సూర్య పేట సమీపంలోని రాజుగారి తోట అనే రెస్టారెంట్ పరిసరాల్లో మెగాస్టార్ భారీ కటౌట్ను ఏర్పాటు చేశారు. ఈ కటౌట్ ఎత్తు దాదాపు వంద అడుగుల పైనేనని సమాచారం. అంతేకాకుండా అంత పెద్ద కటౌట్ టాలీవుడ్లో ఇదే తొలిసారని చిత్రయూనిట్ వెల్లడించింది. దీన్ని చూసి మెగా అభిమానులు మురిసిపోతున్నారు. ప్రస్తుతం ఈ కటౌట్కు సంబంధించిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ రెండు వారాలు చిత్రయూనిట్ వరుస ప్రమోషన్లతో బిజీగా గడపనుందట. యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన వేదాళంకు రీమేక్గా తెరకెక్కింది. సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో కీర్తి సురేష్ చిరుకు చెల్లెలిగా కనిపించనుంది. మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్గా నటించింది. ఏకే ఎంటర్టైనమెంట్స్ బ్యాన్స అనీల్ సుంకర ఈ సినిమాను నిర్మించాడు. సుశాంత్ కీలకపాత్రలో కనిపించనున్నాడు.

దేవర ఇంటర్వెల్ కోసం భారీ సెట్

స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'యంగ్ టైగర్ ఎన్టీఆర్' హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమా 'దేవర'. ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఐతే, ఈ సినిమా ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసం ఓ భారీ సెట్ ను వేస్తున్నారు. ఈ సెట్లో రెండు వారాల పాటు యాక్షన్ సీక్వెన్స్ లను షూట్ చేస్తారట. ప్రముఖ స్టంట్ డైరెక్టర్ పీటర్ హెయిన్ నేతృత్వంలో ఈ ఫైట్స్ చిత్రీకరిస్తారట.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.